జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 12 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 216 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: అమావస్య - 21:20:56 వరకు నక్షత్రంహస్త - 21:42:57 వరకు కరణంచతుష్పాద - 09:25:49 వరకు, నాగవ - 21:20:56 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 22:01:52 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

రష్యా, ఉక్రెయిన్ మధ్య ఇంధన కాల్పుల విరమణ!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య తక్షణమే 'ఇంధన కాల్పుల విరమణ' (ఎనర్జీ సీజ్‌ఫైర్) అమల్లోకి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సంచలన ప్రకటన చేశారు. విద్యుత్, చమురు కేంద్రాలపై ఇరు దేశాలు పరస్పరం దాడులు ఆపేందుకు

మిగతా 2లో..

సింగరేణి థర్మల్ ప్లాంటు నిర్మాణ వ్యయం భారీగా పెంపు

హైదారాబాద్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో సింగరేణి సంస్థ నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తొలుత వేసిన అంచనాలతో పోలిస్తే ప్రాజెక్టు వ్యయం గణనీయంగా పెరగడం చర్చనీయాంశంగా మారింది. 2024-25 లెక్కల ప్రకారం ఈ ప్లాంట్ నిర్మాణ వ్యయం

మిగతా 2లో..

హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే

- సీఎం ప్రమోద్ సావంత్ మూలంగానే ఈ పరిస్థితి
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు
- గోవాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు
- గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజం
- గోవా 'గోయ్ రాఖోన్స్' యాత్రలో పాల్గొన్న రేవంత్

గోవా, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్స్' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోనవుతున్నారని, ప్రమాదకరమైన

మిగతా 12లో..

రెండో రోజూ సీజేపీ నిరసనలు

- వెనక్కి తగ్గేది లేదలేదంటున్న నేతలు
- జంతర్ మంతర్ వద్ద భారీ ఆందోళన
- ఎట్టిపరిస్థితుల్లోనూ నిరసనలు ఆపేదిలేదు
- మళ్లీ వీధుల్లోకి వచ్చి మేం పోరాడతాం
- సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే స్పష్టం
- షరతులపై సీజేపీ నేతల విడుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): సర్ ప్రక్రియలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాలు సహా కాక్రోచ్ జనతా పార్టీ నేతలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అక్టోబర్ 10న ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ 2.ౠ. నిరసనల నేపథ్యంలో అరెస్ట్ అయిన సీజేపీ నేతలు ఆదివారం విడుదలయ్యారు. విడుదల అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత విషాదాలు, రాజకీయ ఒత్తిళ్లు తమ ఉద్యమాన్ని ఆపలేవని స్పష్టం చేశారు. నిరసనలను కొనసాగిస్తామని, మళ్లీ వీధుల్లోకి వస్తామని ప్రకటించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపును కోరుతూ ఇకపై నిరసనలు చేపట్టబోమని తెలిపే ఎలాంటి బాండ్లపై తాము లేదా ఇతర సీజేపీ నాయకులు

మిగతా 2లో..

అక్రమంగా నిర్బంధించరాదు

- శాంతియుత నిరసనకారులను టచ్ చేయొద్దు..
- వెంటనే ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించండి
- మెట్రో సేవలపై పూర్తి నిషేధం విధించరాదు
- ఆంక్షలపై కేంద్రం, ఢిల్లీ పోలీసులకు సుప్రీం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): శాంతియుతంగా, నిరాయుధులుగా ఉండి నిరసన తెలుపుతున్న పౌరులను విచక్షణారహితంగా అరెస్టులు లేదా నిర్బంధాలు

మిగతా 2లో..

సీఈసీ రాజీనామా చేయాలి

- ఓట్ల చోరీని వెంటనే ఆపాలి
- నేడు సుప్రీంకు ర్యాలీగా వెళ్దాం
- ర్యాలీకి దేశమంతా కదిలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ..
- ఈసీ స్వయం ప్రతిపత్తిపై దెబ్బ
- సీజేఐని కలిసి ఫిర్యాదు చేస్తాం
- ఈసీపై మల్లికార్జున ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): ఓట్ల చోరీ ఆరోపణలు, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్లు ఊపంద ుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఒకవైపు ఢిల్లీలో పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 12న (సోమవారం) యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ సంఘాలతో కలిసి సుప్రీం కోర్టు వరకు మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ మేరకు

మిగతా 2లో..

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు ముందడుగు

హైదారాబాద్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్ల తయారీ కసరత్తు తుదిదశకు చేరుకొంది. అన్ని పరీక్షల ఫలితాలు రావడంతో డిజైన్లకి తుదిరూపు ఇచ్చి కేంద్ర జలసంఘం సాంకేతిక కమిటీ ముందు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాత వచ్చే నెలలో పనులు

మిగతా 2లో..

రియాద్ విమానాశ్రయంపై భీకర దాడి

- సౌదీకి హూతీ తిరుగుబాటుదారులు దుశ్చర్య
- ఒక్కసారిగా దద్దరిల్లిన విమానాశ్రయం
- 13 మంది మృతి, మృతుల్లో ఇండియన్
- పలువురి పరిస్థితి అత్యంత విషమం
- తాత్కాలికంగా విమానాశ్రయాల మూసివేత
- ఘటనపై ప్రపంచవ్యాప్తంగా నిరసన..

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): ప్రయాణికుల రాకపోకలతో సందడిగా ఉండే టెర్మినల్లపై జరిగిన ఈ ఆకస్మిక దాడిలో హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి సహా మొత్తం 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 300 మందికి పైగా తీవ్రంగా గాయపడగా, వారిలో పలువురి పరిస్థితి

మిగతా 12లో..

తమిళనాడు అభివృద్ధికి సహకరిస్తాం

- సీఎం విజయ్‌తో కలిసి పనిచేస్తాం
- ప్రభుత్వాల సమన్వయం అవసరం
- దాంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు
- రక్షణ రంగ తయారీలో స్వయం సమృద్ధి
- 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు
- యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- 25 నగరాలకు నేడు మెట్రో రైలు సేవలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటన
- పలు అభివృద్ధికి కార్యక్రమాలు ప్రారంభం

చెన్నై, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): తమిళనాడును అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ఇందుకోసం ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్‌తో కలిసి పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. చెన్నై నగరంలో ఆదివారం జరిగిన అధికారిక సభలో రూ.13,000 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను సీఎం విజయ్ సమక్షంలో ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన, గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన కరుణానిధి, జయలలిత,

మిగతా 12లో..

జిబౌటీ సముద్ర తీరంలో బోటు బోల్తా

109 మంది మృతి, 116 మంది గల్లంతు

305 మంది వలసదారులతో వెళ్తున్న బోటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): ఆఫ్రికా దేశం జిబౌటీ సముద్ర తీరంలో ఓ బోటు బోల్తా పడి 109 మంది మృతి చెందారని అంతర్జాతీయ వలస సంస్థ (ఐఓఎం) తెలిపింది . అందులో 15 మంది చిన్నారులు, 42 మంది మహిళలు, 52 మంది పురుషులు ఉన్నారని పేర్కొంది. మరో 116 మంది గల్లంతు అయ్యారని, వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపింది. 305 మంది వలసదారులతో జిబౌటీ నుంచి యెమన్‌కు వెళ్తున్న బోటు గురువారం రాత్రి ఒబాక్ రేవు

మిగతా 12లో..

తెలంగాణలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

హైదారాబాద్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. పల్లెలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు అటుకుల బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉయ్యాల పాటలు పాడుతూ ఉత్సహంగా బతుకమ్మ ఆడారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ మాదాపూర్‌లోని

మిగతా 2లో..

సంపాదకీయం

ఊహాగానాలు, రూమర్లు..!

ప్రపంచాన్ని మహమ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఎదో ఒక వ్యాధితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచం అతలాకుతలం చేసింది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంచి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పెట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడకముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది. తాజాగా సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ తెలియని ఇన్ఫెక్షన్‌తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్‌లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్ఫెక్షన్/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది.అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియాలో వెలుగుచూసిన ఈ ఇన్ఫెక్షన్ వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రా(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్ మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. రష్యాలో అత్యంత ప్రమాదకర ఫ్లేగ్. అవుట్ బ్రేక్ అయింది. భయానకంగా విస్తరిస్తోంది. ఓ మరణం సైతం సంభవించింది. వందలాదిమంది క్వారంటైన్ లోకి వెళ్లారు కూడా. ఈ సంఘటనతో ఉలిక్కిపడిందా దేశం. తక్షణ నివారణ చర్యలను తీసుకుంటోంది. అటు అమెరికా సైతం దీనిపై ఆరా తీస్తోంది. ఫ్లేగ్ అవుట్ వ్యాప్తి చెందిన ఉదంతంపై రష్యాతో సంప్రదింపులు జరుపుతున్నామని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటోన్నామని వైట్ హౌస్ వెల్లడించింది. సైబీరియాలో గల ఓ రహస్య ఫ్లేగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదం వల్ల ఫ్లేగ్ అవుట్ బ్రేక్ అయినట్లు రష్యా చెబుతోంది. ఐర్కుట్స్క్ ఫ్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తోన్న సైంటిస్ట్ దారియా షిలోవా దీని బారిన పడ్డారు. న్యుమోనియాతో హఠాత్తుగా మరణించారు. ఈ ల్యాబ్ నుంచి అత్యంత ప్రమాదకరమైన లైవ్ బ్యాక్టీరియా బయటకు వచ్చిందనే అనుమానాలతో వందలాది మందిని స్థానిక అధికారులు క్వారంటైన్‌లో ఉంచారు. ఫ్లేగ్ వ్యాప్తి చెందడానికి కారణం అయ్యే లైవ్ బ్యాక్టీరియా ఉన్న ల్యాబ్ టెస్ట్ ట్యూబ్‌ను ఓ సైంటిస్ట్ ప్రమాదవశాత్తూ పగలగొట్టినట్లు రీసెర్చ్ సెంటర్ ప్రాథమికంగా అంచనా వేసింది. మరణించడానికి కొద్ది గంటల ముందు ఈ విషయాన్ని దారియా స్వయంగా ఆసుపత్రి సిబ్బందికి వివరించినట్లు రష్యా మీడియా తెలిపింది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె.. టెస్ట్ ట్యూబ్ పగిలిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. రెండు రోజుల్లోనే మరణించారు. మంగోలియా సరిహద్దుకు ఆనుకుని ఉండే బురియాటియాలో ఉంటుంది రీసెర్చ్ సెంటర్. దీంతో అటు మంగోలియా కూడా నివారణ చర్యలను తీసుకుంటోంది. ఆమె మరణం తరువాత రష్యా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ప్రారంభించింది. దారియాకు ట్రీట్మెంట్ అందించిన ఆసుపత్రిలో దాదాపు 200 మందిని క్వారంటైన్ చేసింది. ఈ రీజియన్ లోని ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసింది. ఈ మరణానికి గల అసలు కారణం న్యూమోనిక్ ఫ్లేగ్ అని ప్రాథమికంగా నిర్ధారించిందక్కడి ప్రభుత్వం. ఎర్సినియా పెస్టిస్ అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వల్ల ఫ్లేగ్ వ్యాధి సంభవించినట్లు తేల్చింది. మధ్య యుగంలో పలువురి ప్రాణాలను బలిగొన్న బ్లాక్ డెత్ మహమ్మారికి ఈ బ్యాక్టీరియానే కారణం. సాధారణంగా ఫ్లేగ్‌లో బుబోనిక్, న్యుమోనిక్, సెప్టిసెమిక్ అనే మూడు రకాల రూపాలు ఉంటాయి. వీటిలో శ్వాసకోశ వ్యవస్థపై నేరుగా దాడి చేసే న్యూమోనిక్ ఫ్లేగ్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. జ్వరం, శ్వాస ఆడకపోవడం, దగ్గు వంటి ప్రాథమిక లక్షణాలు ఇందులో కనిపిస్తాయి. అదే ఇప్పుడు రష్యాలో అవుట్ బ్రేక్ అయినట్లు వార్తలొస్తోన్నాయి. ఈ నేపథ్యంలో మాస్కో హెల్త్ నిపుణులు రంగంలోకి దిగారు. శానిటేషన్ వింగ్ చీఫ్ డాక్టర్ అన్నా పోపోవా స్వయంగా ఉన్నతాధికారులతో కలిసి సైబీరియా చేరుకుని ఈ ల్యాబ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. సైబీరియాలోని యాంటీ-ఫ్లేగ్ పరిశోధన కేంద్రంలో జీవిల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎన్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసే ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్ తెలియని ఇన్ఫెక్షన్‌తో మరణించారు. ఇర్కుట్స్క్ సమీపంలోని షెలెఖోవ్‌లో ఉన్న యాంటీ-ఫ్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్ ఫీల్డ్‌పై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమోనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్ , షెలెఖోవ్ నగరాల్లో పారిశుద్ధ్య లేక అంటువ్యాధుల బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్ పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ల్యాబ్ ఉద్యోగి మృతి కేసుతో తాము ప్రత్యేక ప్రోటోకాల్‌ను అమలు చేస్తున్నట్టు తెలిపింది. అయితే న్యూమోనిక్ ఫ్లేగ్ సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు వెలిగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్ ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ఫ్లేగ్ వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్ పేర్కొన్నారు. ఫ్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్ గవర్నర్ ఇగోర్ కోబ్జెవ్ మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్ఫెక్షన్ ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధికారి ఆర్టెమ్ ఫోమినిక్ మాట్లాడుతూ, ఈ ఇన్ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్ టెక్నీషియన్‌తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపింది. ప్రస్తుతం వారిలో ఎలాంటి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.మరోవైపు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ప్రసూతి కేంద్రంలో ఐసోలేషన్ ప్రోటోకాల్ అమలు చేస్తున్నారు. మరోవైపు రష్యన్ అధికారులు అంతా బాగానే ఉందని చెబుతున్నప్పటికీ, అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో ఆందోళన పెంచుతోంది. కాగా, గతంలో రోస్పోట్రెబ్నాడ్జోర్‌కు నాయకత్వం వహించిన ఒనిషెంకో మాట్లాడుతూ, ఇది ఫ్లేగ్ వ్యాధి కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఇంకా ఇది ఏమిటో నిర్ధరించబడలేదని, కానీ ఆ వ్యాధి వ్యాపించే అవకాశం లేదని అన్నారు.యెర్సినియా పెస్టిస్ అనే బాక్టీరియం వల్ల ఫ్లేగ్ వ్యాధి సోకుతుంది. ఇందులో ఉండే మూడు రకాల్లో న్యూమోనిక్ ఫ్లేగ్ ఒకటి. ఈగలు, జంతువులు, సంపర్కం ద్వారా వ్యాపించే ఫ్లేగ్ కంటే, ఇది చాలా భిన్నంగా ఉంటుంది. న్యూమోనిక్ ఫ్లేగ్ శ్వాసకోశ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. అంతేకాదు గాలి ద్వారా మానవుల్లో ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వారి పత్రాల ప్రకారం, న్యూమోనిక్ ఫ్లేగ సోకిన వారిలో అధిక జ్వరం, తలలో అసౌకర్యం, అలసట వంటి లక్షణాలు ఉంటాయి. ఆ తర్వాత వేగంగా న్యుమోనియా, శాసతీసుకోవడంతో ఇబ్బందులు, ఛాతీలో అసౌకర్యం, దగ్గు, అప్పుడప్పుడు రక్త స్రావం లేదా ద్రవరూపంలో స్రావాలు బయటపడడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏది ఏమైనా మరో పెనువిపత్తుగా మారకముందే హెల్త్ నిపుణులు అప్రమత్తమై వ్యాధి వ్యాప్తి చెందకుండా అరికట్టాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

రెండో రోజూ సీజేపీ నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

సంతకం చేయలేదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంటే తమకు భయం లేదని దీప్కే వ్యాఖ్యానించారు. తనను వందసార్లు జైల్లో పెట్టినా ప్రభుత్వ నియంతృత్వానికి భయపడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు తన నానమ్మ సావిత్రిబాయి శంకర్‌రావ్ దీప్కే అంత్యక్రియల్లో పాల్గొనడానికి మహారాష్ట్రలోని హింగోలి జిల్లాకు బయల్దేరిన ఆయన నాగ్‌పూర్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. అంతకుముందు ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేశారు. అక్టోబర్ 10 ని నియంతృత్వం అంతానికి ఆరంభంగా అభివర్ణించారు.అంతకుముందు అభిజీత్ దీప్కే నిర్బంధంలో ఉన్న సమయంలో ఆయన నానమ్మ మరణ వార్తను పోలీసులు సకాలంలో తెలియజేయలేదని సీజేపీ చేసిన ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. దీనిని తిప్పికొట్టేందుకు ఒక వీడియో కూడా విడుదల చేశారు. తాము దీప్కేకు విషయం తెలియజేశామని, అంత్యక్రియల కోసం స్వగ్రామానికి వెళ్లడానికి సహాయం కూడా అందిస్తామని చెప్పినా తమ ప్రతిపాదనను తిరస్కరించినట్లు పోలీసులు తెలిపారు. దీనికి ముందు శనివారం రోజు తమ కుమారుడికి ఆయన నానమ్మ మరణం గురించి సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తూ, ఢిల్లీ పోలీసులు అబద్ధాలు చెబుతున్నారని దీప్కే తల్లి విమర్శించిన నేపథ్యంలో పోలీసులు ఈ వీడియో విడుదల చేశారు. కాసేపటికే అభిజీత్ దీప్కే తాజా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేతలను ఢిల్లీ పోలీసులు విడుదల చేశారు. ఏడాది పాటు శాంతియుతంగా, మంచి ప్రవర్తనతో మెలగాలనే షరతుపై వారిని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు. రూ.50,000 పూచీకత్తుతో కూడిన బెయిల్ బాండ్‌పై వారిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సీజేపీ నేతలు అభిజీత్ డిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు కోర్టు షరతులతో కూడిన విడుదల మంజూరు చేసిందని ఆ పార్టీ న్యాయవిభాగం అధిపతి రత్న సింగ్ ధ్రువీకరించారు. శనివారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అడుగుపెట్టగానే, ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా, ఈ మేరకు ఆదేశాలు వెలువడ్డాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ, ప్రతిపక్షాలు శనివారం ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపునిచ్చాయి. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=)లో అవకతవకలు జరిగాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ నిరసనకు అనుమతి నిరాకరించిన పోలీసులు, ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జంతర్ మంతర్ వద్ద జులైలో జరిగిన నిరసన హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇంటర్నెట్ సేవలను పరిమితం చేసి, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పోలీసుల హెచ్చరికలను కాదని నిరసనలకు ప్రయత్నించిన సుమారు 3000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ వంటి ప్రముఖ ప్రతిపక్ష నేతలు కూడా ఉన్నారు. నిర్బంధించిన వారిని ఛత్రసాల్ స్టేడియం, ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించి, సాయంత్రానికి విడుదల చేశారు. ఈ ఘటనలకు సంబంధించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి ఆరోపణలపై 20కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

అక్రమంగా నిర్బంధించరాదు

మొదటిపేజీ తరువాయి..

చేయరాదని ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెక్షన్ 163 దీచీూా (అమలులో ఉన్న నిషేధాజ్ఞల) పరిధికి లోబడి శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు పౌరులకు ఉంటుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అక్టోబర్ 10న విధించిన ఆంక్షలు, చేపట్టిన చర్యలపై పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు పౌరులు, న్యాయవాదులకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని, సుప్రీంకోర్టు ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన సెక్షన్ 163 బోర్డులను తక్షణమే తొలగించాలని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ, ఆయన వైఖరిని వ్యతిరేకంగా సీజేపీ శనివారం జంతర్ మంతర్ వేదికగా ఆందోళనకు పిలుపునిచ్చింది. ఇందులో పాల్గొనేందుకు వచ్చిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలతో పాటు వేలాది మంది సీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు, యువత, లాయర్లు, జర్నలిస్టులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాల సభ్యులను బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ నిరసన సమయంలో పోలీసుల చర్యలపై దాఖలైన పిటిషన్ ను అక్టోబర్ 11న సుప్రీంకోర్టు ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) కింద శాంతిభద్రతల సమస్య ఏర్పడితే తప్పా, ఢిల్లీలో మెట్రో రైలు, ఇతర రైలు, బస్సు సేవలను నిలిపివేయకూడదని, వాటిని యథావిధిగా కొనసాగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజధాని ఢిల్లీలో పౌరులు సాధారణంగా రోడ్లపై తిరిగేందుకు వీలు కల్పించాలని, అనవసరమైన బారికేడ్లను వెంటనే పరిశీలించి తొలగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అలాగే ఢిల్లీ నగరంలో ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించవద్దని స్పష్టం చేసింది. అయితే అక్టోబర్ 10 రాత్రి 10 గంటల నుంచే అన్ని మెట్రో స్టేషన్లు తెరుచుకున్నాయని, మెట్రో రైళ్లు, ఇంటర్నెట్ సేవలు సాధారణంగా పనిచేస్తున్నాయని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు వివరించారు. ఎస్జీ తుషార్ మెహతా మాట్లాడుతూ, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసినందున హెబియస్ కార్పస్ పిటిషన్ అవసరం లేదన్నారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై స్పందిస్తూ 'ముందస్తు షెడ్యూల్ ప్రకారమే రైళ్లు నడిచాయి. అక్టోబర్ 10న 4750 రైళ్లు నడిచాయి. ఢిల్లీ మెట్రోలో 303 స్టేషన్లు ఉండగా శాంతి భద్రతలకు విఘాతం కారణంగా, 47 స్టేషన్లు మూసివేశారని' ఆయన చెప్పారు. విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, మేనకా గురుస్వామి, షాదన్ ఫరాసత్ తదితరులు పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నాయకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, జర్నలిస్టులతో పాటు న్యాయవాదులపై సైతం పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు విచక్షణారహితంగా అడ్డుకుని వాహనాల్లో తరలించారని కోర్టుకు తెలిపారు. శనివారం నాటి పరిస్థితులు గమనిస్తే పౌర హక్కులను కాలరాసేలా, పోలీస్ స్టేట్ ను తలపించేలా ఉన్నాయని లాయర్లు తమ వాదన వినిపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు తమ వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహించకుండా సైతం ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు. ఇరువైపుల వాదనలను పరిశీలించిన సుప్రీంకోర్టు, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారనే ఆరోపణలపై సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ అఫిడవిట్, నివేదిక సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను కాపాడటంతో పాటు న్యాయవాదుల విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేసింది.

సీఈసీ రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఆదివారం రోజు రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పార్టీలు, లింగం, కులం, మతం, రాష్ట్రాలకు అతీతంగా భారతీయులంతా ఏకమై ఈ పాదయాత్రలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే, భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరూ తమతో కలిసి రావాలని, దేనికీ భయపడొద్దని పిలుపునిచ్చారు. తాము 3 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సుప్రీం కోర్టుకు సమర్పించనున్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఓట్ల చోరీని ఆపడం, సర్ ప్రక్రియను నిలిపివేయడం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడం తమ డిమాండ్లు అని స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌లు భారత ప్రజల గొంతును అణచివేయలేరని, వారి బెదిరింపులకు భయపడబోమని పేర్కొన్నారు. వారు తప్పుకోవాల్సిందే అని రాహుల్ వ్యాఖ్యానించారు. శనివారం రోజు యువత ఎలాంటి కోపం, ద్వేషం లేకుండా ప్రేమతోనే శాంతియుతంగా నిరసనలు చేసేందుకు దిల్లీకి వస్తే వారిపై దాడులు జరిగాయని రాహుల్ మండిపడ్డారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (జజ్బీ) ఆధ్వర్యంలో శనివారం రోజు జంతర్ మంతర్ వద్ద నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పోలీసుల అనుమతి లేనందున భారీగా బలగాలను మోహరించి పెద్ద సంఖ్యలో నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాను కూడా ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్న అనంతరం ఆదివారం రోజు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి విడుదల చేశారు. అయితే ఏడాది పాటు శాంతి భద్రతలకు భంగం కలిగించకూడదన్న షరతులతో వారిని కోర్టు విడుదల చేసినట్లు సీజేపీ లీగల్ అఫైర్స్ హెడ్ రత్నా సింగ్ తెలిపారు. విడుదల తర్వాత అభిజీత్ దీప్కే తాము వీధుల్లోకి వచ్చి నిరసనలు కొనసాగిస్తామని, ఎలాంటి బాండ్‌పై తాము సంతకం చేయలేదని పేర్కొన్నారు.

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. మూడు బ్యారేజీల్లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కరించి తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. మూడు బ్యారేజీల మరమ్మత్తులకు సుమారు రూ.2,500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఆనకట్టల సాంకేతిక పరీక్షల ఫలితాలు, భూగర్భ అధ్యయనాలు, నిపుణుల సూచనల మేరకు పునరుద్ధరణ డిజైన్లకి తుదిరూపును ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోంది.బ్యారేజీల పునరుద్ధరణలో భాగంగా దెబ్బతిన్న ప్రాంతాలను పటిష్ఠం చేయడం సహా కొత్తగా డయాఫ్రం వాల్ నిర్మించడం, స్టిల్లింగ్ బేసిన్లు విస్తరించడం వంటి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. పునాదుల స్థిరత్వం, భూగర్భ పరిస్థితి, కాంక్రీట్ నిర్మాణాల పటిష్ఠతను సమగ్రంగా అంచనా వేసి మరమ్మత్తుల విధానాన్ని ఖరారు చేయనున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద నిర్వహించిన అన్నిరకాల పరీక్షా ఫలితాలు వచ్చినందున నిపుణుల సూచనలు, సాంకేతిక ప్రమాణాలకి అనుగుణంగా తుది ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏడోబ్లాక్‌ను పూర్తిగా తొలగించి తిరిగి నిర్మించడం ఒక ప్రతిపాదన కాగా దెబ్బతిన్న పియర్స్ తొలగించి, గేట్లు లేకుండా రాఫ్ట్‌ను పైవరకు పెంచే ప్రత్యామ్నాయాన్ని పరిశీలిస్తున్నారు. ఆ రెండు ప్రతిపాదనల్లో ఏది అనుకూలంగా ఉంటుంది? నిర్మాణ భద్రత, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, అంచనా వ్యయం పరంగా ఏది మెరుగ్గా ఉంటుందనే అంశాలపై అధ్యయనం చేసి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

రష్యా, ఉక్రెయిన్ మధ్య ఇంధన కాల్పుల విరమణ!

మొదటిపేజీ తరువాయి..

అంగీకరించాయని, ఎవరూ నిబంధనలు ఉల్లంఘించవద్దని ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు. అయితే ఈ విషయం తనకు ముందుగా తెలియదని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. రష్యా తమ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపితే తాము కూడా రిఫైనరీలపై దాడులు నిలిపివేసేందుకు సిద్ధమేనని ఆయన తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో అమెరికా పౌరులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా వచ్చిన ఈ ప్రకటన అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో సరికొత్త చర్చకు దారితీసింది.న్యూస్18 ఇంగ్లీష్ కథనం ప్రకారం.. ఈ కాల్పుల విరమణ ప్రకటన తనకు పూర్తిగా కొత్త విషయమని మీడియా సంస్థ 'ఆక్సియోస్'తో జెలెన్‌స్కీ అన్నారు. రష్యాతో ట్రంప్ నిజంగానే ఒప్పందం కుదిర్చి ఉంటే ఆ నిబంధనలు ఎప్పటి నుంచి అమలవుతాయో స్పష్టత ఇవ్వాలని కోరారు. తాము ఈ నిర్ణయాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రోసాటమ్ సైతం జపోరిజియా పవర్ ప్లాంట్ మరమ్మతుల కోసం ఉక్రెయిన్‌తో ఒప్పందం కుదురుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంది.రష్యా నుంచి అంతర్జాతీయ మార్కెట్లకు డీజిల్ సరఫరా చేసేందుకు ట్రంప్ ఇటీవల పుతిన్‌తో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నారు. దీనిపై జెలెన్‌స్కీ మండిపడుతూ ఇది పుతిన్‌కు ఇచ్చే బహుమతి అని విమర్శించారు. దాంతో ఆగ్రహించిన ట్రంప్, ఉక్రెయిన్‌కు ఒప్పందాలు చేసుకోగల కొత్త నాయకుడు అవసరమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రష్యా రిఫైనరీలపై ఉక్రెయిన్ చేస్తున్న దాడుల వల్లే ప్రపంచవ్యాప్తంగా డీజిల్ కొరత ఏర్పడుతోందని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అమెరికా పదేపదే హెచ్చరిస్తున్నా ఉక్రెయిన్ రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులను ఆపలేదు. తమ దేశంలోని పవర్ గ్రిడ్లపై మాస్కో బాంబుల దాడి ఆపితేనే తాము వెనక్కి తగ్గుతామని జెలెన్‌స్కీ షరతు విధించారు. ఈ ప్రతిష్టంభన నడుమ ట్రంప్ స్వయంగా ఈ ఇంధన కాల్పుల విరమణను ప్రకటించడం యుద్ధ గమనాన్ని ఎలా మారుస్తుందో వేచి చూడాలి.

సింగరేణి థర్మల్ ప్లాంటు నిర్మాణ వ్యయం భారీగా పెంపు

మొదటిపేజీ తరువాయి..

రూ.9,697 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. గతంలో మెగా వాట్‌కు రూ.10.80 కోట్ల వరకు పెట్టుబడి అవసరం అవుతుందని భావించగా, ప్రస్తుతం ఆ మొత్తం రూ.11.99 కోట్లకు చేరింది. నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా నాలుగేళ్ల సమయం పడుతుందని అంచనా వేస్తుండటంతో భవిష్యత్తులో వ్యయం మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఈ ప్లాంటులో ఉత్పత్తి చేసే విద్యుత్‌కు తొలి ఏడాది యూనిట్‌కు రూ.5.61 ఖర్చవుతుందని డిస్కంలు వెల్లడించాయి. దీనికి విద్యుత్ లైన్ల కిరాయి వ్యయంగా యూనిట్‌కు మరో రూ.60 పైసలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు వ్యయం యూనిట్‌కు రూ.5.25కు మించరాదని జాతీయ సౌర విద్యుత్ సంస్థ ఇటీవల నిర్వహించిన టెండర్లలో తేలినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో థర్మల్ ప్లాంటు ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ ధరపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే విద్యుత్ కొనుగోలు ధరతో పాటు సరఫరా విశ్వసనీయత, అందుబాటు, ఇతర నిర్వహణ ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పెగడపల్లి ప్లాంటులో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను తొలుత రాజస్థాన్‌కు సరఫరా చేయాలని యోచించినప్పటికీ, తాజాగా తెలంగాణ డిస్కంలు తామే కొనుగోలు చేస్తామని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)కి పిటిషన్ దాఖలు చేశాయి. దీనికి అనుబంధంగా తెలంగాణ దక్షిణ డిస్కం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సమర్పించింది. ప్లాంటు నిర్మాణం ప్రారంభమైన తేదీ నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభించడానికి 48 నెలల సమయం పడుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 29న బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు ఈఆర్సీ తెలిపింది. ప్రాజెక్టు వ్యయం, విద్యుత్ ఉత్పత్తి ధర, వినియోగదారులపై పడే ఆర్థిక భారాన్ని ఈ విచారణలో పరిశీలించనున్నారు. ఈ ప్లాంటుకు ఒడిశాలోని నైనీ గని నుంచి ఏటా 40 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేయాలని సింగరేణి నిర్ణయించింది. సుమారు 800 కిలోమీటర్ల దూరం నుంచి బొగ్గును రవాణా చేయాల్సి ఉండటంతో రవాణా వ్యయం కూడా కీలకంగా మారనుంది. తెలంగాణలోని సింగరేణి గనులు



సమీపంలోనే ఉన్నప్పటికీ, అవసరమైన నాణ్యత కలిగిన బొగ్గు అందుబాటులో లేకపోవడంతో నైనీ గనిపై ఆధారపడుతున్నట్లు సమాచారం. ప్లాంటుకు అవసరమైన నీటి కోసం షట్‌పల్లి వద్ద గోదావరి నుంచి ఒక టీఎంసీ, దేవులవాడ వద్ద ప్రాణహిత నది పంపుహౌస్ నుంచి మరో రెండు టీఎంసీల నీటిని తీసుకోవాలని సింగరేణి ప్రతిపాదించింది. ప్రాజెక్టు మొత్తం పెట్టుబడిలో 75 శాతం నిధులను విద్యుత్ ఆర్థిక సంస్థల నుంచి రుణాలుగా సమీకరించాలని నిర్ణయించింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాంటు నిర్మాణాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.
మొత్తంగా, సింగరేణి థర్మల్ ప్లాంటు నిర్మాణం రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఎంతవరకు ఉపయోగపడుతుంది? పెరుగుతున్న నిర్మాణ, బొగ్గు రవాణా ఖర్చులు విద్యుత్ ధరపై ఎలాంటి ప్రభావం చూపుతాయి? అన్నది కీలకంగా మారింది. ఈఆర్సీ విచారణలో వెలువడే నిర్ణయాలు వినియోగదారులపై పడే భారాన్ని అంచనా వేయడంలో ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి.

తెలంగాణలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

మొదటిపేజీ తరువాయి..

శిల్పారామం ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబురాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లలిత కళాతోరణంలో అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ రవీంద్రభారతిలో రెండో రోజు అటుకుల బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బాల బతుకమ్మతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా బతుకమ్మ వేడుకలు చేశారు. చిన్నారులు, దివ్యాంగులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. హైదరాబాద్ బోడుప్పల్‌లోని ద్వారకానగర్‌లో మహిళలు, యువతులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.వరంగల్‌లో రెండో రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ సిటీ క్లబ్ హౌస్‌లో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలు వాయినాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. నిర్మల్‌లోని గాంధీచౌక్‌లో ఆర్య వైశ్య సంఘం భవనంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి పూజ అనంతరం మహిళలు బతుకమ్మ ముందు కొలాటం ఆడారు. భైంసా, ముథోల్ మండలాల్లో మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.అస్తిత్వానికి, ఉద్యమ స్ఫూర్తికి బతుకమ్మ ప్రతీక అని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆ స్ఫూర్తితోనే బహుజన తెలంగాణ సాధన కోసం ముందడుగు వేస్తున్నామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సికింద్రాబాద్ జవహర్‌నగర్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి సందడి చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహన్ని నింపారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పల్లెల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ప్రధాన కూడళ్లలో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

భారీగా మొక్కజొన్న బస్తాలు చోరీ చేసిన ఐదుగురు నిందితులు అరెస్ట్

సోన్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామానికి చెందిన పోశెట్టి, సాయన్న, హరీష్ అనే ఈ ముగ్గురు రైతులు తమ యొక్క మొక్కజొన్న పంటను రోడ్డుపై ఆరబెట్టి , ఆరబెట్టిన మొక్కజొన్న వాటిని మార్కెట్ కి అమ్మడానికి ధాన్యాన్ని సంచులలో నింపి ఉంచగా బుధవారం రోజున రాత్రి అందాజ 9 గంటల సమయంలో ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికి అక్కడ సంచులలో నింపిన ధాన్యం బస్తాలు కనబడలేదు. అదే రోజు ఆ గ్రామానికి చెందిన సిసి టీవీ ఫుటేజ్ ద్వారా చెక్ చేయగా ఒక బొలెరో వాహనంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వారి వాహనంలో మొక్కజొన్న సంచులు తీసుకెళ్లినట్లు కనబడింది. ఈ క్రమంలో నిర్మల్ పట్టణానికి చెందిన ఆకిఫ్ ఖాన్, మహమ్మద్ హాజార్, మహమ్మద్ జునైద్, బైంసాకు చెందిన మహమ్మద్ ఆఫన్, మహమ్మద్ సాహిల్ ఉద్దీన్ ఈ ఐదుగురు కలిసి భైంసా పట్టణంలోని ఇఫ్తేకర్ అనే వ్యక్తి వద్ద టీజి 18 టీ 1942 నెంబరు గల బొలెరో వాహనం అద్దెకు తీసుకొని ఈ నెల 7 బుధవారం రోజున రాత్రి సమయంలో లోకల్ వెల్మల్ గ్రామానికి చేరుకొని, ఆ ముగ్గురు రైతులకు చెందిన మొక్కజొన్న 76 ధాన్యపు సంచులను అపహరించారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు సోన్ ఎస్సై గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైతుల ధాన్యం చోరికి గురికావడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. చోరీ చేసిన మొక్కజొన్న సంచులను కామారెడ్డి లో విక్రయించేందుకు నిందితులు ధాన్యం బస్తాలను బొలెరో వాహనంలో తీసుకువెళ్తుండగా ఆదివారం రోజున మాదాపూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తూ ఉండగా, ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో మొక్కజొన్న బస్తాలు అగుపించాయి. నిందితులను దాన్యపు బస్తాల గురించి విచారించగా చోరీకి పాల్పడినట్టు అంగీకరించారని సిఐ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ దేవన్న, పోలీస్ సిబ్బంది భాస్కర్,రాజ్ కుమార్, రవి,శ్రీనివాస్, వినోద్, గంగన్న,సాయి కృష్ణ,వెంకటరమణ పాల్గొన్నారు.

14న "చలో హైదరాబాద్

– ఆదివాసి సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించే ఆదివా సీల ఆత్మఘోష మహాధర్నా ను విజయవంతం చేయండి

– తుడుం దెబ్బ పిలుపు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) : ఆదివాసీ సంఘాల ఆద్వర్యంలో ఈ 14న చలో హై దరాబాద్ కార్యక్రమం నిర్వ హించనున్నట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులు తెలిపారు. అదిలాబాద్ రూ రల్ మండలంలోని చించు ఘాట్, అంకోలి,న్యాచిం చుగాట్, సిరికొండ, అంకా పూర్, చిన్న చించుగాట్ త దితర ఆదివాసి గ్రామాల్లో ఆదిలాబాద్ రూరల్ తుడుం దెబ్బ మండల కమిటీ చించు ఘాట్ రాయి సెంటర్ ఆ ధ్వర్యంలో పర్యటించి రా యి సెంటర్స్ గ్రామ పటేల్ స్థానిక ప్రజలతో, యువ నాయకులతో కలిసి కరపత్రా లు విడుదల చేశారు. ఈ సందర్బంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గ ణేష్ మాట్లాడుతూ గత 50సం ల నుండి లంబాడా లు, రాజ్యాంగ విరుద్ధంగా చ ట్ట విరుద్ధంగా ఆదివాసి తె గల రిజర్వేషన్ ను అన్యా యంగా ఆక్రమంగా అనుభ విస్తూ వస్తున్నారు అందుకు మన పూర్వికుల ఆత్మ ఘో సిస్తుందని,కావున అక్టోబర్ 14 న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ --ఆదివా సీల ఆత్మఘోష మహాధర్నా ను విజయవంతం చేయాల ని తుడుం దెబ్బ రాష్ట్ర కమి టీ తరుపున ఆయన విజ్ఞప్తి చేశారు.లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేం దుకు ప్రభుత్వం వెంటనే క మిషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.1/70 చ ట్టం సవరించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన గిరి జనేతరుల పై తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కొని ఆదివాసీల పక్షాన తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేయాలని అన్నారు.జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీ వో తీసుకోవచ్చి ఆదివాసీ ఉద్యోగాలను తిరిగి భర్తీ చే సేందుకు ఆదివాసీ ఎమ్మె ల్యేలతో ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తీర్మానం చేయాలని అన్నారు.రిజర్వ్ ఫారెస్టులో ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వా లని, టైగర్ జోన్, బఫర్ ఏరి యా, కోర్ ఏరియా పేరుతో ఆదివాసీలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఫారెస్ట్ అధికారులు కట్టుకోకుండా అడ్డుకోవడం మానుకోవాల ని తదితర సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 14న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో ఆదివాసీల ఆత్మ ఘోష మహాధర్నకు తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది తెగల ప్రజలు, ప్ర జాస్వామీక వాదులు, మే ధావులు, బుద్ది జీవులు, కా ర్మిక, కర్షక, యువజన, మ హిళ,ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ప్రజలు అధిక సంఖ్య లో విచ్చేసి ఆదివాసీల ఆ త్మఘోష మహాధర్మాను వి జయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తో పాటు అర్కా శేషరావు రాష్ట్ర కా ర్యదర్శి,ఆత్రం పరశురాం చించుఘాట్ సార్మేడి,మె స్రం అనసూయ షేకు స ర్పంచ్ చించుగాట్, మర్సు కోల లక్ష్మి బాయి అంకాపూ ర్ సర్పంచ్, కుమ్ర రాజు పటే ల్ జిల్లా ఉపాధ్యక్షులు,మె స్రం తులసిరాం, ఆదివాసి రైతు సంఘం ప్రధాన కార్య దర్శి,కుమ్ర సాయికుమార్ యువజన సంఘం జిల్లా ప్ర ధాన కార్యదర్శి,మెస్రం కేశవ్ మండల అధ్యక్షులు,ఉయిక దినేష్ ఆయా గ్రామాల పటే ల్స్, దేవరి, మహాజన్స్, ఆది వాసీ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం

- ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
- ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్
- రెండేళ్లలో పెట్టుబడులు రె ట్టింపు అవుతాయనిమోసం
- పోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వంద లాది మందికి టోకరా
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 500 మంది బాధితులు
- కోట్లలో మోసం జరిగినట్లు అనుమానం
- వరంగల్, కరీంనగర్, నిజా మాబాద్, ఆదిలాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బా ధితులు
- మొత్తం 10 కోట్లకు పైగా మోసం చేసిన నిందితులు
- ఆదిలాబాద్ వన్ టౌన్ పరి ధిలో 3 నుంచి సుమారు రూ.21 లక్షలు వసూలు
- జూమ్ మీటింగ్‌లు, హోటళ్ల లో సమావేశాలతో ప్రజలకు వల
- ఆరుగురిపై కేసు నమోదు..
- ఇద్దరి అరెస్ట్, ఆస్తులు, సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) : క్రిప్టో కరెన్సీలో పెట్టుబ డులు పెడితే అధిక లాభాలు వస్తా యని, రెండేళ్లలో పెట్టుబడు లు రెట్టింపు అవుతాయని నమ్మించి ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థకు చెందిన ఇద్దరు నిందితులను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వందలాది మందిని మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసి నట్లు అనుమాని స్తున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

తలమడుగు మండలం రు య్యాడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు జువ్వక నర్సింలును ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు సంప్రదిం చి, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, పెట్టు బడి రెట్టింపు అవుతుందని, ఒ404 రాబడులు కూడా పొందవచ్చని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వారి మాటలు నమ్మిన న ర్సింలు 2023లో ఐటిసి 58 708 ఐడీ ద్వారా రూ.7,50, 000 పెట్టుబడిగా పెట్టారు. అయితే పలుమార్లు డబ్బు లు తిరిగి ఇవ్వాలని కోరినా నిందితులు చెల్లించకపోవ డంతో బాధితుడు పోలీసు లను ఆశ్రయించాడు. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీ స్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 17/2026, సెక్షన్లు 420, 40 9 ఐపీసీ, ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) చట్టంలోని సెక్ష న్లు 3, 4 ప్రకారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిందితులు ష్ఠఅఎశ్రీబఎ.శీతీస్త్ర పేరుతో వెబ్‌సైట్‌ను రూ పొం దించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీ పే రుతో పెట్టుబడుల పథకాన్ని నిర్వహించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రూ. 1,000 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ ప్యాకేజీలను ప్రవేశపెట్టి, పెట్టుబడి పెట్టిన మొత్తం రెండేళ్లలో రెట్టింపు అవుతుందని ప్రజలను న మ్మించారు.ఈ పథకంలో నా న్ వర్కింగ్ ప్లాన్, వర్కింగ్ ప్లాన్ పేరుతో రెండు విధానా లను ప్రవేశపెట్టారు. నాన్ వ ర్కింగ్ ప్లాన్‌లో రెండేళ్లకు పె ట్టుబడి రెట్టింపు అవుతుం దని, వర్కింగ్ ప్లాన్‌లో కొత్త సభ్యులను చేర్చితే వారి పె ట్టుబడులపై 25 శాతం వర కు కమీషన్ లభిస్తుందని ఆ శ చూపినట్లు గుర్తించారు.

ఎక్కువ లాభాలు వస్తాయ నే ఆశతో మరింత మందిని సభ్యులుగా చేర్చుకునేలా ప్రోత్సహించి, వారి నుంచి డబ్బులు వసూలు చేసిన ట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల్లో నమ్మకం కలిగించేం దుకు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీలలో సమా వేశాలు నిర్వహించడంతో పాటు జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వా రా పథకం గురించి వివ రిం చారు. డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేస్తూ తమ సంస్థపై నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశారు.పెట్టుబడులు పెట్టాలనుకునే వారితో వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయిం చి, ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లు లేదా గూగుల్ పే వంటి డిజి టల్ చెల్లింపు మార్గాల ద్వా రా డబ్బులు పంపించాలని సూచించారు. డబ్బులు చె ల్లించిన వారికి వారి ఐడీల లో ఐటీసీ క్రిప్టో కరెన్సీ జమ చేసినట్లు చూపించేవారు.

కొత్త క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లపై విచారణ : ప్రస్తుతం యుఎస్-డిఎక్స్, డెక్సా పేర్లతో ఉన్న క్రిప్టో కరె న్సీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూ డా పెట్టుబడిదారులను ఆక ర్షిస్తున్నారనే సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నా రు. ఈ ప్లాట్‌ఫామ్‌ల కార్య కలాపాలు, ఆర్థిక లావాదేవీ లు, నిందితులతో ఉన్న సం బంధాలపై దర్యాప్తు కొన సాగుతోంది.

ఆదిలాబాద్‌లో ఐదుగురికి రూ.21 లక్షల నష్టం :

2023లో నిందితులు తమ ఏజెంట్ల ద్వారా ఆదిలాబాద్ కు వచ్చి ద్వారక హోటల్‌లో సమావేశాలు నిర్వహించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీలో పెట్టు బడులు పెడితే అధిక లా భాలు వస్తాయని ప్రజలను నమ్మించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ కేసులో ఫి ర్యాదుల ప్రకారం బాధితు లు పెట్టుబడిగా చెల్లించిన వివరాలు ఇలా ఉన్నాయి.

జువ్వక నర్సింలు - రూ.7. 50 లక్షలు, చిక్కి గంగ...

ప్రకృతి పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యం

జంగల్ సఫారీ మారథాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల నియోజకవర్గంలోని జంగల్ సఫారీ, ఏసీసీ క్వారీ వద్ద నిర్వహించిన దేశంలోనే తొలి ఫారెస్ట్ సఫారీ మారథాన్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పాల్గొన్నారు. తెలంగాణ అటవీ శాఖ, గ్రీన్‌సెక్యూర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30కే, 10కే, 5కే రన్నింగ్ పోటీలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు ఐఏఎస్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ శాంతారామ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ, అటవీ అందాలను ప్రజలకు పరిచయం చేస్తూ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మారథాన్ నిర్వహణకు కృషి చేసిన అటవీ శాఖ అధికారులను ఆయన అభినందించారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు దోహదపడతాయని అన్నారు. అటవీ ప్రాంతంలోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ నిర్వహించిన ఈ మారథాన్ ద్వారా పర్యావరణ పరిరక్షణ, శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రన్నర్లు, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

సంస్కార భారతి మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక

– జిల్లా అధ్యక్షుడిగా వేముల సత్యనారాయణ,

– ప్రధాన కార్యదర్శిగా కొండు జనార్దన్ ఎన్నిక

మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రాంత సంఘటన మంత్రి జే.నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంస్కార భారతి మంచిర్యాల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వేముల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొండు జనార్దన్‌తో పాటు పలువురిని వివిధ హోదాల్లో ఎన్నుకున్నారు. నూతన కమిటీ వివరాల ప్రకారం ఉపాధ్యక్షుడిగా కొండు రామన్న, కార్యదర్శిగా వనపర్తి సత్యనారాయణ, మాతృశక్తి కన్వీనర్‌గా వనపర్తి దేవేంద్ర, కోశాధికారిగా పడాల శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. మంచియ కళా విభాగం కన్వీనర్‌గా ఆర్. నరసింహా రావు, దృశ్యకళా విభాగం కన్వీనర్‌గా అడిచెర్ల సాగర్, లోక్ కళా విభాగాల కన్వీనర్లుగా ప్రదీప్ కుమార్, శిరీషలను ఎన్నుకున్నట్లు తెలిపారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు పండుగలు, ప్రత్యేక ఉత్సవాలను నిర్వహిస్తామని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తామని నూతన జిల్లా అధ్యక్షుడు వేముల సత్యనారాయణ తెలిపారు. భారతీయ కళలు, సంప్రదాయాల అభివృద్ధికి జిల్లా కమిటీ కృషి చేస్తుందని అన్నారు.

మంచిర్యాల జిల్లా పదేళ్ల పండుగ

కేసీఆర్ నాయకత్వంలో జిల్లా ఏర్పాటు.. దశాబ్ది వేడుకలు

మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : కేసీఆర్ నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కృషితో మంచిర్యాల జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా దశాబ్ది వేడుకలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసం వద్ద వృత్తి సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. జిల్లా ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో భాగస్వాములైన నాయకులు, ఉద్యమకారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేరడిగొండలో విశ్రాంత ఉపాధ్యాయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే!

నేరడిగొండ, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంత ఉపాధ్యాయుల భవనాన్ని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం వైభవంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విశ్రాంత పొందినప్పటికీ ఉపాధ్యాయుల బాధ్యత సమాజంలో నిరంతరం కొనసాగుతూనే ఉంటుందన్నారు. తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు, యువతకు మంచి అవగాహన కల్పించాలని కోరారు. విద్యారంగంలో మెరుగైన మార్పులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం విశ్రాంత ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా వేళ పేదలపై ధరల భారం తగ్గించాలి

– ప్రత్యేక పండుగ కిట్లు పంపిణీ చేయాలి..

బస్సు చార్జీలు తగ్గించాలి

– డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్

మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోట రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పండుగల వేళ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా పంచదార, పప్పు దినుసులు, వంటనూనె తదితర నిత్యావసర వస్తువులతో కూడిన ప్రత్యేక పండుగ కిట్లను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని కోరారు. మార్కెట్లలో నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి, పేద కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. అలాగే పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పండుగ ప్రత్యేక బస్సుల్లో సాధారణ చార్జీల కంటే 50 శాతం అధికంగా వసూలు చేస్తున్నారనే అంశాన్ని ప్రభుత్వం సమీక్షించి, చార్జీలను తగ్గించాలని కోరారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ, దసరా పండుగలు సంపన్నుల ఇళ్లలోనే కాకుండా పేదల ఇళ్లలోనూ ఆనందాన్ని నింపేలా ప్రభుత్వం స్పందించి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తోట రంగయ్య, ఆళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు.

కోల్ ఇండియాలో ఈ-8 గ్రేడ్‌లో జనరల్ మేనేజర్ పోస్టుల భర్తీ

రెన్యూవబుల్ ఎనర్జీ, థర్మల్ పవర్ విభాగాల్లో మూడు ఖాళీలు

మంచిర్యాల, 11, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : కోల్ ఇండియా లిమిటెడ్‌లో అనుభవజ్ఞులైన వృత్తి నిపుణులకు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంస్థ యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన కోల్ ఇండియా లిమిటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ, థర్మల్ పవర్ విభాగాల్లో ఈ-8 గ్రేడ్‌లో జనరల్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఈ మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నంబర్ 08/2026 ద్వారా అనుభవజ్ఞులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. మూడు పోస్టులు.. మూడు విభాగాలు....లేటరల్ ఎంట్రీ విధానంలో మొత్తం మూడు పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో రెన్యూవబుల్ ఎనర్జీ విభాగంలో జనరల్ మేనేజర్ పోస్టు ఒకటి, థర్మల్ పవర్ ప్రాజెక్టుల సివిల్ విభాగంలో జనరల్ మేనేజర్ పోస్టు ఒకటి, థర్మల్ పవర్ ప్రాజెక్టుల మెకానికల్ విభాగంలో జనరల్ మేనేజర్ పోస్టు ఒకటి ఉన్నాయి. ఈ నియామకాల ద్వారా ఇంధన రంగంలో సంస్థ సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సంప్రదాయ బొగ్గు మైనింగ్ కార్యకలాపాలకు మించి ఇతర ఇంధన రంగాల్లో విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వివరణాత్మక నోటిఫికేషన్ త్వరలో.. పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, అనుభవం, గరిష్ఠ వయోపరిమితి, దరఖాస్తు ప్రారంభం, చివరి తేదీ, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్‌ను త్వరలో కోల్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఆసక్తి గల అభ్యర్థులు ష్ష్ష.ఎశ్ఖశ్రీఱఅఎఱఆ.ఱఅ వెబ్‌సైట్‌లోని 'కెరీర్ విత్ సీఐఎల్' విభాగాన్ని పరిశీలించాలని సూచించింది.

ఈ నియామకాలకు సంబంధించి ఏవైనా మార్పులు, సవరణలు చేసినా సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లోనే తెలియజేస్తామని స్పష్టం చేసింది. నియామక ప్రక్రియకు సంబంధించిన న్యాయపరమైన పరిధి కోల్‌కతా మాత్రమేనని పేర్కొంది. ఇతర వివరాల కోసం శ్రీఫవతీ-ఖశ్రీ-తీవఎతీబఱఎవఱ.ఎఱశ్రీఏఎశ్ఖశ్రీఱఅఎఱఆ.ఱఅ ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని కోల్ ఇండియా లిమిటెడ్ జీఎం (హెచ్‌ఆర్/రిక్రూట్‌మెంట్) వివరించారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో ఘనంగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం

మల్దకల్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాలు నేటి నుంచి ఈ నెల 20వ,తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధ్యక్షుడు దామ నరేష్ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,పంచామృత అభిషేకం నిర్వహించడంతో పాటు సాయంత్రం కుంకుమార్చనలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రతిరోజూ లక్కీ డ్రా ద్వారా ఒక అదృష్టవంతురాలైన మహిళకు చీరను బహుమతిగా అందజేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పద్మశాలి కుల బాంధవుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఉత్సవాల తొలిరోజు అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా గులాబీ రంగు చీరతో,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.అమ్మవారికి పాయసాన్ని నైవేద్యంగా సమర్పించి, పంచామృత అభిషేకాలు,కుంకుమార్చనలు నిర్వహించారు.ప్రత్యేక పూజలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ వివరాలను ఆలయ ప్రధాన నిత్య అర్చకులు శ్రావణ్ కుమార్,మహిళా అర్చకురాలు సురేఖ తెలిపారు.ప్రతిరోజూ నిర్వహించే ఈ పవిత్ర నవరాత్రి ఉత్సవాల్లో పద్మశాలి కుల బాంధవులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని,శ్రీ భక్త మార్కండేయ స్వామివారిని దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని దేవస్థానం అధ్యక్షుడు దామ నరేష్,కమిటీ సభ్యులు కోరారు.తొలిరోజు కార్యక్రమాల్లో పద్మశాలి కుల బాంధవులు,మహిళలు,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

రబీలో వరి సాగు వద్దు.. ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వండి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచన

గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదై, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో రబీ సీజన్‌లో రైతులు తమ బోరుబావుల్లో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బోరుబావులు,బావులు ఉన్న రైతులు సైతం వాటిలో నీటి లభ్యత తక్కువగా ఉంటే పంటలు సాగు చేయకుండా ఉండటమే మేలని కలెక్టర్ సూచించారు.జూరాల ప్రాజెక్టుతో పాటు జిల్లాలోని ఇతర జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని,ఈ పరిస్థితిని రైతులు అర్థం చేసుకోవాలని కోరారు.ఇప్పటికే ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన రైతులు రబీ సీజన్‌లో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంటను సాగు చేయవద్దని స్పష్టం చేశారు.సరైన అవగాహన లేకుండా పంటలు సాగు చేస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పంటల ఎంపిక విషయంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు,సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా కూడా రైతులు మంచి ఆదాయం పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: ఎస్ఐ రాజు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మండలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మొరం మట్టి తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మఖ్తల్ ఎస్సై రాజు తెలిపారు.

ఆదివారం అర్ధరాత్రి నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం చిట్యాల గ్రామ సమీపంలోని పెద్దవాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో మఖ్తల్ ఎస్సై రాజు తన సిబ్బందితో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం చిట్యాల పెద్దవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఇకపై మఖ్తల్ మండలంలో ఇలాంటి ప్రభుత్వాలు అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో లేదా టిప్పర్లతో అక్రమంగా ఇసుక,మొరం మట్టి తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రాజు హెచ్చరిక చేశారు. ఇట్టి దాడులలో కానిస్టేబుల్లు నరేష్, హరీష్ గౌడ్, హోంగార్డు శ్రీను పాల్గొన్నారు.

ఆలూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి

గట్టు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): గట్టు మండలం ఆలూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గద్వాల ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి,ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు,గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బి.శంకర్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ కొందరివాడు కాదని,అందరివాడని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు.యువత అంబేద్కర్ ఆశయాలు,ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అశోక్,కన్నా, ఇమ్మానియేల్,పరుష,కేటీ దొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జాంబయ్య,ధరూర్ మండల అధ్యక్షుడు అబ్రహం,రంగస్వామి,ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు దిందప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నల్లజానమ్మ ఆలయంలో వైభవంగా దేవీనవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ఘనంగా శ్రీ నల్లజానమ్మ అమ్మవారి ఘటస్థాపన కార్యక్రమం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో కొలువైన భాగంగా మఖ్తల్ పట్టణ కేంద్రంలో కొలువైన అతి పురాతనమైన భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భాసిల్లుతున్న ఎంతో విశిష్టతగల గ్రామ దేవత శ్రీ నల్లజానమ్మ అమ్మవారికి తెల్లవారు

భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భాసిల్లుతున్న ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత శ్రీ శ్రీ నల్లజానమ్మ ఆలయంలో శ్రీ నల్లజానమ్మ అమ్మవారికి ఘటస్థాపన కార్యక్రమంతో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంతో విశిష్టతగల అమ్మవారి ఆలయంలో ఈ తొమ్మిది రోజులపాటు వేలాదిమంది భక్తులతో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో జామున అర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం మహిళలు అమ్మవారికి ఓడి నింపడం జరిగింది. అనంతరం ఆలయ పూజారులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి నిర్వహించే ప్రధాన ఘట్టమైన ఘటస్థాపన కార్యక్రమం నిర్వహించి మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. అనంతరం భక్తులు తాము తీసుకువచ్చిన నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తొమ్మిది రోజులపాటు శ్రీ నల్లజానమ్మ ఆలయంలో అత్యంత

వైభవంగా నిర్వహించే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత కొన్ని సంవత్సరాలు నాటి నుండి తెల్లవారుజామున 2:30 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు వేలాదిమంది భక్తులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో స్నానాలు ఆచరించి తడిచిన బట్టలతో ఆలయం చెట్టు ప్రదర్శనలు చేసి అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయన్న భక్తుల ప్రగాఢ నమ్మకం అంతేకాదు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వస్తే చాలు ఆలయ ప్రాంగణం చిన్న పెద్ద తేడా లేకుండా వేలాదిమంది భక్తులతో దాండియా ఆటపాటలతో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతాయి. ఈ నవరాత్రి ఉత్సవాలలో ఒక్క మఖ్తల్ పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు పాల్గొంటారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు రాత్రి ఆలయ కమిటీ

ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్లజానమ్మ అమ్మవారిని నవరాత్రులలో ఒక్కసారైనా దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండిమి నారాయణ, పూజారి ఉక్కలి అశోక్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సినీ తారల సందడి.. వనపర్తి షాపింగ్ మాల్స్‌కు పండుగ శోభ!

– భాగ్యశ్రీ, పాయల్ రాకతో పండుగ కోలాహలం.. తారల తళుకులు!

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 11 (ప్రజాజ్యోతి): సినీ తారల రాకతో వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం సందడి నెలకొంది. కొత్తకోట రోడ్డులో ఒకేరోజు రెండు షాపింగ్ మాల్స్

కార్యక్రమాలు నిర్వహించడంతో పట్టణంలో పండుగ వాతావరణం కనిపించింది. గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్‌ను సినీనటి భాగ్యశ్రీ బోర్సే ప్రారంభించగా.. చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ (సీబీఎస్)లో దసరా డబుల్ ధమాకా సేల్‌ను సినీనటి పాయల్ రాజ్‌పుత్ ప్రారంభించారు. ఇద్దరు తారలను చూసేందుకు అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కొత్తకోట రోడ్డు జనసందోహంతో కిక్కిరిసింది. గరుడ వస్త్ర సిల్క్స్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కె. దామోదర్‌రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మిడిదొడ్డి మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. షోరూమ్‌లో సంప్రదాయ చేనేత వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్ దుస్తుల విస్తృత శ్రేణిని అందుబాటులోకి తీసుకొచ్చారు.

మరోవైపు చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌లో సినీనటి పాయల్ రాజ్‌పుత్ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వనపర్తికి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ

సంప్రదాయ పండుగ బతుకమ్మ అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. సీబీఎస్‌లో అందుబాటులో ఉన్న వస్త్రాల డిజైన్లు, వెరైటీలు ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. దసరా పండుగకు ముందు రెండు షాపింగ్ మాల్స్ వద్ద కొనుగోలుదారులు, అభిమానుల సందడితో కొత్తకోట రోడ్డులో సందడి వాతావరణం నెలకొంది.

కీర్తిశేషులు ఎం. శ్రీరామ్ రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఉచిత రక్త శిబిరం

ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల కేంద్రంలో బీఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎం. శ్రీరామ్ రెడ్డి మూడవ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు హాజరై, శ్రీరామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి

ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,శ్రీరామ్ రెడ్డి వంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం తీరని లోటు. ఆయన జ్ఞాపకార్థం వర్ధంతి రోజున ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం" అని అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీరామ్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్.ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 61వ బ్రహ్మోత్సవాలు

–పది రోజులపాటు ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనం
–తొలి రోజు మత్స్యఅవతారంలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా గత 60 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక

బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 61వ సంవత్సరపు ధ్వజారహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు తొలి రోజు స్వామివారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో తొలి రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు మత్స్యఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. ఊరేగింపులో చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని కనివిందు చేసింది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర

స్వామి 61వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా పది రోజులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని కావున మఖ్తల్ పట్టణవాసులు స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్దకల్ వాసవి ఆలయంలో బాలా త్రిపురసుందరీ దేవిగా అమ్మవారి అలంకరణ

మల్దకల్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని బాలా త్రిపురసుందరీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.బాలా త్రిపురసుందరీ దేవి లలితా మహా త్రిపురసుందరి అమ్మవారి బాల స్వరూపంగా భక్తులచే ఆరాధించబడుతుందని ఈ సందర్భంగా వివరించారు.శ్రీవిద్య ఉపాసనలో బాలా త్రిపురసుందరీ ఆరాధనకు విశిష్టమైన స్థానం ఉందని,అమ్మవారి ఉపాసన ద్వారా జ్ఞానం,మేధాశక్తి,సృజనాత్మకతతో పాటు అభీష్టసిద్ధి

కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు.నాలుగు చేతులతో దర్శనమిచ్చే బాలా త్రిపురసుందరీ దేవి చేతుల్లో అక్షమాల,పుస్తకం,వరదముద్ర,అభయముద్రలు ఉంటాయి.పుస్తకం సర్వశాస్త్రాలకు,అక్షమాల అక్షరశక్తికి,మంత్ర శక్తికి ప్రతీకలుగా భావిస్తారు.వరదముద్ర భక్తుల కోరికలు నెరవేరడానికి,అభయముద్ర భయాలను తొలగించి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించడానికి సంకేతాలుగా చెబుతారు.బాల్యదశలోని ధారణాశక్తి,స్మరణశక్తి, స్ఫురణశక్తి విశిష్టతను సూచించే అమ్మవారి బాల స్వరూపాన్ని ఆరాధించడం ద్వారా జ్ఞానసంపదను పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మనసాని నాగరాజు,మండల అధ్యక్షుడు ఇల్లూరి గంగాధర్,గౌరవ అధ్యక్షుడు ఇల్లూరి నాగరాజు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాదాం శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షుడు గనేకల్ వీరేష్,అవోపా సంఘం అధ్యక్షుడు నరహరి వెంకటేష్,మహిళా సంఘం అధ్యక్షురాలు బాదాం లక్ష్మీదేవమ్మ,కమిటీ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం..

ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం గట్టుమండలంఆలూరు గ్రామంలో భారత రాజ్యాంగ

నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని,ఆయన విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు కి కమిటీ సభ్యులు పూలే బొక్కే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.. అదేవిధంగా,వితంతువులకు చీరలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అని అన్నారు.. అదేవిధంగా. అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ దళిత బంధు పథకంవంటి పథకాలను ఎన్నో అమలు చేశారని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

– ఎమ్మెల్యే యశస్విని రెడ్డి – బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): నియోజవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బాధిత కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కోలుకొండ పెద్దమడూర్ కడవెండి గ్రామాల్లో ఆదివారం ఆమె పర్యటించారు. కోలుకొండ గ్రామంలో కోడకండ్ల ఏఎంసీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ గారి తల్లి నల లక్ష్మి పెద్దమడురులో గ్రామ పార్టీ అధ్యక్షుడు గణపాక నర్సయ్య తండ్రి ఎర్ర కొండయ్య కడవెండిలో రిటైర్డ్ ఉద్యోగి ఇంద్రసేనారెడ్డి గొల్లపల్లిలో కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి తీగల సోమయ్య తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బాధిత కుటుంబాలు ఎవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ తాను అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు పాండు కృష్ణ ధర్మారెడ్డి రెడ్డిరాజుల రమేష్ రుద్రోజు భాస్కరాచారి వెంకన్న యాదవ్ రవీందర్ రెడ్డి సైదులు రెడ్డి నాగరాజు సజ్జన్ గణేష్ మునుగొండ పరశురాములు పానుగంటి ప్రశాంత్ అన్న యాదయ్య బుగ్గయ్య జలంధర్ మారయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోడిశాల శివ జన్మదిన వేడుకలు

శాలువాతో సత్కరించి ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎంపీ వద్దిరాజు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

దేవరుప్పుల, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) : దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోడిశాల శివ జన్మదిన వేడుకలు ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూర్బిరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సంబురాలను నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి సత్కరించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో పెద్దమడూరు గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి, ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్, వార్డు సభ్యులు నాయకపు రచన–శేఖర్ గౌడ్, వర్రె సోమయ్య, మామిళ్ల యాదగిరి, కర్రె మల్లేష్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు జోగు శ్రీశైలం, ఉడుగుల ప్రభాకర్, పోచంపల్లి కొండయ్య, పానుగంటి కృష్ణ, భానోత్ నవీన్ నాయక్, మునుగొండ శ్రీనివాస్ తదితర మండల, గ్రామ స్థాయి నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నోటీసులు జారీ చేయకుండా ఇళ్ల కూల్చివేత హేయం

– బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి
– అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదలకు తీవ్ర నష్టం
– నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కల్పించాలని డిమాండ్

మల్హర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) : తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శత్రాజ్‌పల్లిలో నిరుపేదల ఇళ్ల కూల్చివేత దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అర్ధరాత్రి సమయంలో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని ఆయన విమర్శించారు. పేదలు తమ రెక్కల కష్టంతో పాటు అప్పులు చేసి, బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల నుంచి రూ.4.5 లక్షల వరకు ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల కూల్చివేతతో బాధిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు. గతంలో భూపాలపల్లిలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు బాధితులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకున్నారని గుర్తుచేస్తూ, ఇక్కడి బాధితుల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అర్హులకు నష్టపరిహారంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చల్లా నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండా శ్రీకాంత్‌తో పాటు పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవ ఆసియా పసిఫిక్ విద్యా మహాసభలకు ఎంపికైన ఉప్పు రమ్య

రాయపర్తి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి : ఈనెల 11 నుండి 16 వరకు జకార్త ఇండోనేషియాలో జరగనున్న పదవ ఆసియా పసిఫిక్ విద్యామహాసభలో పాల్గొనుటకు రాయపర్తి మండల గ్రామ నివాసి ఉప్పు రమ్య ఎస్జిటి ఎంపిక కావడం జరిగింది. ఈ సమావేశంలో విద్యా ప్రతినిధిగా ఇండోనేషియాలో ఉన్నటువంటి విద్యా సంస్కృతి సాంప్రదాయాలు నూతన విద్యా విధానంలో పోకడలు ప్రపంచ స్థాయి విద్య లో జరుగుతున్న మార్పులను ప్రపంచంలో ఉన్న పేదలందరికీ అందుబాటులో విద్య ఉండేటట్టుగా తీసుకోవలసిన చర్యలను ఇందులో ప్రముఖంగా చర్చిస్తారని ఆమె తెలిపారు. ఉప్పు రమ్య ఎస్ జి టి బాట సింగారం పాఠశాలలో పనిచేస్తూ ఈ అరుదైన గౌరవం పొందారు. ఈ సందర్భంగా ఉప్పు రమ్యను సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు రావుల భాస్కరరావు ఆకుల నరేంద్రరావు ఉప్పు రామ్మూర్తి నాగినేని సోమేశ్వరరావు బిల్లా విజయలక్ష్మి తదితరులు రమ్య ఘనతను ను ప్రశంసించారు.

రౌడీ ఏలుతున్న రాజ్యం 64!

– ఎంతో మంది యువకులను మందుకి బానిసలుగా చేసి వెంట తిప్పుకుంటున్న రౌడీ
– ఎవరైనా ఎదురు మాట్లాడితే గ్యాంగ్ తో కలిసి వారి ఇండ్ల పై దాడి
– భయందోళనలో గ్రామ వాసులు

పోలీస్ కమిషనర్ శ్వేతా మేడమ్ గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటున్న ప్రజలు

– ఇటీవలే కాంగ్రెస్‌లో చేరి డివిజన్ అధ్యక్షుడుగా అవతారం
– చేసేది రాజకీయం కాదు రౌడీ ఇజం అంటున్న ప్రజలు
– ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గడుపుతున్న ప్రజలు

కాజీపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : అది గ్రేటర్ వరంగల్ లోని ఒక విలీన గ్రామం అయినటువంటి మెట్టు రామన్న కొలువు తీరిన పుణ్యభూమి. శివుడు కొలువు తీరిన గ్రామంలో రాక్షస రూపంలో అవతారమెత్తిన ఒక రౌడీ షీటర్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లో నాయకులతో నక్క వినయాలు ప్రదర్శించి డివిజన్ అధ్యక్షుడు రూపం ఎత్తడం ఆ రౌడీ ప్రత్యేకత. గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి ఆ రౌడీయే అధ్యక్షుడు మళ్లీ బీఆర్ఎస్ హయాంలో ఆ పార్టీలో చేరి మళ్లీ డివిజన్ అధ్యక్షుడు అవతారం ఎత్తాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ కాంగ్రెస్ లో చేరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పదవి తెచ్చుకున్నాడంటే అతగాడి నక్క జిత్తులు గురుంచి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గ్రేటర్ వరంగల్ లోని విలీన గ్రామం లోని ఆ డివిజన్ లో ఆ రౌడీ షీటర్దే రాజ్యం. పలు మర్డర్ కేసులలో నిందితులు గా ఉన్న కొంత మంది యువకులతో కలిసి ఒక గ్యాంగ్ ని ఏర్పాటు చేసిన రౌడీ

పలు భూ కబ్జాలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రానికి ఫుల్ కొట్టాలి తర్వాత ఎవరు కనపడ్డ వాళ్ళని కొట్టాలి అన్నట్టుగా ఆ రౌడీ గ్యాంగ్ వ్యవహారం ఉంటుందని గ్రామం లో సమాచారం. యువకులకు మందు తాగిస్తూ వాళ్ళని ముందు వరుసలో ఉంచి ఎన్నో గొడవలు చేస్తూ రాజకీయ నాయకుల అండ దండలతో కేసులు లేకుండా చూస్తూ రాజకీయాన్ని అడ్డమ్ పెట్టుకుని రౌడీ ఇజమ్ చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి.

తనకి ఎవరైనా అడ్డొస్తే అడ్డంగా నరికేస్తా అంటు సినిమా డైలాగులు వాడుతూ రౌడీ షీట్ తనకు మెడలో ఒక అలంకరణ అని బహర్గతంగానే చెప్పడం ఆ రౌడీ షీటర్ ప్రత్యేకత. ఇటీవల కాలంలో ఒక మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఇంటి మీద దాడి చేసి మహిళా అని చూడకుండా నానా భూతులు తిడుతూ హంగామా చేసి గుట్టు చప్పుడు కాకుండా రాజకీయ నాయకుల అండ దండలతో పోలీస్ స్టేషన్ లో పంచాయతీ సెటిల్ చేసుకున్నాడని సదరు మహిళ ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ లో కింద పడి మరి కంట తడి పెట్టిందని ఊరులో చర్చ జరుగుతోంది.

కొన్ని రోజుల కింద అతడి గ్యాంగ్ తో మడికొండ లోని రింగ్ రోడ్డు సమీపం లోని భూమి విషయంలో గ్రేటర్ సిటీ లో ఒక పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఎస్సై మరియు అతడి భార్య బిడ్డ, తల్లి పై ఈ రౌడీ గ్యాంగ్ మూకుమ్మడి దాడి చేసి కొట్టారని టాక్. సదరు పోలీస్ ఎస్సై పరువు పోతుందని వాళ్ల భార్య పిల్లలని ఈ వీధి రౌడీ బ్యాచ్ ఏమైనా చేస్తారని భయం తో వీడియోస్ తో సహా పోలీసులకు సమాచారం అందించిన అప్పుడున్న హౌస్ ఆఫీసర్ రాజకీయ అండ దండలున్న రౌడీ షీటర్ ని కనీసం స్టేషన్ కి కూడా పిలవలేదు అని కేసు నమోదు చేయలేదు అని ఆ రౌడీ షీటర్ గ్యాంగ్ బహర్గతంగానే చెప్పుకుని తిరుగుతుంది.

ఏ పార్టీ అధికారం లో ఉన్న ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా ఆ రౌడీయే నియామకం కావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుంది అని అయిన ఆ రౌడీని ఎదురుగా ఏమైనా అంటే మనల్ని ఏమైనా చేస్తాడేమో అనే భయంతో గ్రామ పార్టీ నాయకులు సైలెంట్ అయిపోతున్నారు.

అధికారం లో ఉన్న పార్టీ లో చేరి అడ్డగోలు దందాలు చేయడం ఆ రౌడీ షీటర్ ప్రత్యేకత. కుల పెద్దమనిషి గా చెలమని అవుతూ గ్రామం లోని ప్రతి పంచాయతీ లో ఆ రౌడీ చెప్పిందే తుది తీర్పు కావాలని కాదని ఎవరైనా ఎదురుగా మాట్లాడితే మరుసటి రోజే వారి పై తన గ్యాంగ్ తో దాడి చేపించడం జరుగుతుంది అని వినికిడి.

తన బెదిరింపులతో తాతల భూమిని ఒక్కడే కబ్జా చేసి పట్టా చేసుకున్నాడు అని లబో దిబో అంటున్న అతడి సొంత బంధువులు ఇటీవలే కాలంలో ఇట్టి విషయమై అతడి సొంత బాబాయ్ పిన్ని ఒక రాజకీయ ప్రముఖుడి దగ్గర మామిడి తోట లో పంచాయతీ కూడా పెట్టినట్టు సమాచారం.

ఇటీవల కాంగ్రెస్ లో చేరి డివిజన్ అధ్యక్షుడు అయినప్పటి నుండి ఇతడి మితిమీరిన ఆగడాలు చూసి ప్రజలు భయపడుతున్నారు.

ఆ రౌడీ పార్టీ లో ఉంటే అధికార పార్టీ కి డివిజన్ లో బారి నష్టం తప్పదని కార్యకర్తల గుసగుసలు పెట్టుకుంటున్నారు.

ఇటీవలే ఆ రౌడీ తో ప్రాణ భయం ఉందని ఒక బాధితుడు పోలీస్ స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేసి నాలుగు రోజులు స్టేషన్ చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని వాపోయాడు. ఎవరు పట్టించుకోక పోవడంతో తనకి ఏమైనా అయితే ఆ రౌడీ దే పూర్తి బాధ్యత అని చెప్పాడు. పోలీస్ కమీషనర్ శ్వేతా మేడమ్ గారు ఒకసారి దృష్టి సారించాలని ఆ రౌడీ షీటర్ బారి నుండి అందరిని కాపాడాలని ప్రజలంతా కోరుకుంటు న్నారు. దయచేసి కాంగ్రెస్ పార్టీ రాజకీయ పెద్దలు ఇటువంటి వారిని పెంచి పోషించకండి అని ఇలాంటి ఒంటి ఎద్దు పోకడల వారితో పార్టీ కి రాబోయే గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు.

రౌడీ ఏలుతున్న రాజ్యం నేటి నుండి వరుస కథనాలతో మీ ప్రజాజ్యోతి దిన పత్రిక.....

జనగామకు కదిలిన గులాబీ దండు

- **దేవరుప్పుల నుంచి 300 బైక్‌లతో భారీ ర్యాలీ**
- **పల్లా సుందర్ రాంరెడ్డి, శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తరలిన శ్రేణులు**
- **ఘనంగా జిల్లా దశాబ్ది ఉత్సవాలు.. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**
- **ఆస్తులు లాక్కునే పనిలో రేవంత్ సర్కార్: మాజీ మంత్రి ఎర్రబెల్లి**

దేవరుప్పుల, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) : జనగామ జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు గులాబీ దండు కదిలింది. ఆదివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను విజయవంతం చేసేందుకు దేవరుప్పుల మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూర్బిరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 300 బైక్‌లతో గులాబీ శ్రేణులు భారీ ర్యాలీగా జనగామకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంపకిల్స్‌లోని మాతా శిశు సంక్షేమ (ఎంసీహెచ్) ఆసుపత్రి వద్ద మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇతర నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ఎడారిగా ఉన్న జనగామను దేవాదుల జలాలతో సస్యశ్యామలం చేయడంతో పాటు జిల్లా సాధన, మెడికల్ కళాశాల, ఆసుపత్రులు, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నాడు ఆస్తుల విలువ పెంచితే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని లాక్కునే పనిలో పడిందని, ఆసుపత్రుల్లో కనీస వసతులు కూడా కల్పించడం లేదని విమర్శించారు. రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్ ఎల సోమ సుందర్ చింత రవి కోతి ప్రవీణ్ గౌడ్ వంగ అర్జున్ ఆలకుంట్ల యాదగిరి రాంసింగ్ నాయక్ గద్దం రాజు భానోత్ నవీన్ నాయక్ బానోతు రాజన్న నాయక్ హనుమంతు పానుగంటి కృష్ణ పెద్దమడురు సర్పంచ్ పానుగంటి గిరి ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ నాయకులు దివోజు కిషోర్ కుమార్ ఉడుగుల ప్రభాకర్ మామిళ్ల యాదగిరి వర్రె సోమయ్య జోగు శ్రీశైలం కర్రె మల్లేష్ పోచంపల్లి కొండయ్య మునుగొండ శ్రీనివాస్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

18 ఏళ్ల తర్వాత వికసించిన బాల్యం..

– ఉద్వేగభరితంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
– విద్యోదయ హైస్కూల్‌లో సందడి చేసిన 2007-08 బ్యాచ్ విద్యార్థులు

నెక్కొండ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ హైస్కూల్‌లో ఆదివారం 2007--08 పదో తంగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో జరిగింది. దాదాపు 18 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత పాత మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. జ్ఞాప కాల పదిలంలో పాఠశాల ఆవరణలో అడుగు పెట్టగానే విద్యార్థులంతా తమ చిన్ననాటి రోజు ల్లోకి వెళ్లిపోయారు. తాము చదువుకున్న తరగతి గదులు, ఆడుకున్న మైదానం, కూర్చున్న బెంచీలను చూసుకుని ఉద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, నాటి అల్లరి పనులు, కలిసి పంచుకున్న క్యారేజీలు, చదువుల పోటీలు, ఉపాధ్యాయుల మందలింపులను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరంతా.. తమ వృత్తి, కుటుంబ విశేషాలను పంచు కుంటూ సంతోషంలో మునిగితేలారు. ఉపాధ్యా యులకు సత్కారం.. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా మార్గనిర్దేశం చేసిన నాటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు ఈ సంద ర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో తరచూ కలుసుకోవాలని, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, నాటి ఉపా ధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో 2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే హెచ్143 మండల అధ్యక్షులుగా రాజకొమురయ్యలి

టేకుమట్ల అక్టోబర్ 11 ప్రజాజ్యోతి : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఎ–143 టేకుమట్ల మండల అధ్యక్షులుగా అంకుషాపూర్ గ్రామానికి చెందిన మారేపల్లి రాజ కొమురయ్య(సూర్య దినపత్రిక) ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం రేగొండమండలంలోని కొడవటంచ లో జిల్లా కన్వీనర్ మంతెన సమ్మయ్య దీక్షితమైన జరిగిన డివిజన్ స్థాయి సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విఆర్ లెనిన్ రాష్ట్ర కార్యదర్శి తడక రాజు నారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీనిఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా గొల్లెపెల్లి సంతోష్ గౌడ్ (ప్రజాజ్యోతి) కోశాధికారిగా కన్నూరి రమేష్ (దిశ)ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాజకొమురయ్య మాట్లాడుతూ... సంఘం బలోపే తానికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకుసహకరించిన సంఘం రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకుడివిజన్ స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

పవిత్రవాణికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని డిమాండ్

పరకాల, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి): కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి, ఆయన కుమార్తె డాక్టర్ పవిత్రవాణికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు డిమాండ్ చేశారు. తెలంగాణ సాధన, స్వాతంత్ర్య పోరాటం, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ చేసిన సేవలను గుర్తించాలని కోరారు. పరకాల పద్మశాలి భవన్‌లో పట్టణ పద్మశాలి సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వేముల ఆంజనేయులు, కార్యదర్శిగా చిలుకమారి మొగిలి, యువజన సంఘం అధ్యక్షుడిగా దాసరి రవి, మహిళా సంఘం అధ్యక్షురాలిగా కదారి అమరావతి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

గాజుల దివ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం

అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్టోబర్ 11 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో గాజుల దివ్య ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, వంగళ నర్సయ్య, చిట్యాల వెంకన్న, చందు రామ్, పుల్ల ఎల్లగౌడ్, తోట నర్సింగం, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం కమిటీ జిల్లా కార్యదర్శిగా బండ నాగరాజు

రఘునాథపల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : జనగామ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన బండ నాగరాజు నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జిల్లా అధ్యక్షుడు జావీద్ పాషా సహకారంతో ఆయన నియామకం చేపట్టినట్లు రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ తెలిపారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాలు, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు సూచనలు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మార్గదర్శకత్వంలో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు.

పెండ్లి వెంకట్ నర్సమ్మ చిత్రపటానికి నివాళులు

అర్పించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్టోబర్ 11 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్లి మల్లారెడ్డి, పెండ్లి కొమురరెడ్డి తల్లి పెండ్లి వెంకట్ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, చందు లక్ష్మన్, రవీందర్స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం కుమార్, గూడ రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలి

బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

నర్సంపేట అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) : నర్సంపేట రూరల్ మండలంలోని గురిజాల గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాట్లు వేసి నీళ్లు లేక ఎండిపోతున్న పంటలను రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మోటూరి రవి మాట్లాడుతూ గురిజాల లో చాలామంది రైతులు వరి ఇతర పంటలు సాగు చేశారని నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు యాభై నష్టపరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

గతంలో అధిక వర్షాలు పడి రైతులు నష్టపోతే స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ఆరోజు రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, అల్లి రవి, మాజీ ఉప సర్పంచ్ మంచిక హరీష్, వార్డు సభ్యుడు గజ్జి రాము, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, సీనియర్ నాయకులు మర్ద నవీన్, నీలం కృష్ణమూర్తి, ఎడ రమేష్, మాటూరి రవీంద్ర చారి, యశోద నర్సింగం, ఆకుల అశోక్, దూడల ప్రవీణ్, శ్రీరామోజు బ్రహ్మచారి, బండారి అశోక్, చిర్ర యాకూబ్, చిర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ పెట్రోల్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి...!

వ్యవసాయ రంగంపై ప్రభావాలను సమీక్షించాలి

రైతుల ఆదాయం, ఆహార భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

సెమినార్లో ప్రొఫెసర్ నాగేశ్వర్

మిర్యాలగూడ, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి): పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి వినియోగించే విధానంపై కేంద్ర ప్రభుత్వానికి ముందు పులేకనే, ద్వారా ముడిచమురు దిగుమతులను తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం వంటి లక్ష్యాలు ఉన్నప్పటికీ, ఈ విధానం వల్ల రైతులకు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు, ఆహార భద్రతకు కలిగే ప్రభావాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తే ఇథనాల్‌కు పెరుగుతున్న డిమాండ్ ఈ పంటలను సాగు చేసే రైతులకు అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించ వచ్చాన్నారు . అయితే, ఇథనాల్ ఉత్పత్తి కోసం వ్యవసాయ పంటల వినియోగంపెరిగినప్పుడు ధాన్యాల ఉత్పత్తిపై ఎలాంటి ప్రభావం పడుతుంది అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అవసర మన్నారు.దేశంలో వ్యవసాయం కోట్లాది కుటుంబాలకు జీవనాధారమని . వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసే ఏ విధానమైనా రైతుల ఆదాయం, ఆహార భద్రత, పర్యావరణ సమతుల్య తను దృష్టిలో ఉంచుకొని అమలు చేయా లన్నారు.ప్రభుత్వం ఇథనాల్ విధానంపై స్వతంత్ర నిపుణుల కమిటీతో సమగ్ర అధ్యయనం చేయించి, రైతు సంఘాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు, వినియోగదారుల అభిప్రా ఇథనాల్ కలపడం అనేది కేవలం ఇంధనానికిసం బంధించిన అంశం మాత్రమే కాదని ఇది వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, ఆహార భద్రత, భూగర్భ జలాలు, పర్యావరణం, దేశ ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న విధాన మని తెలిపారు.రైతు సంఘం జాతీయ నాయకుడు జూలకంటి రంగారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేనిసుదర్శన్ లు మాట్లాడుతూ ఇంధన అవసరాల కోసం వ్యవసాయాన్ని ఉపయోగించుకో వచ్చు. కానీ వ్యవసాయాన్ని కేవలం ఇంధన ముడిప దార్థాల సరఫరా రంగంగా మార్చకుండా, రైతుల

ఆహార భద్రత విధానంలో ప్రతిష్టంబన ఏర్పడిందని దీనిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ అభిప్రాయప డ్డారు. ఆదివారం స్థానిక అనుధితి ఫంక్షన్ హాల్ లో రైతు సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'భారతదేశం లో ఆహార భద్రతపై ఇథనాల్ విధాన ప్రభావం' అనే అంశంపై జరిగిన సెమినార్లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించిన ఇథనాల్ వినియోగం ఆహార అవసరాలు, పశుగ్రాస లభ్యత, పంటల ధరలు, సాగునీటి వినియోగంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాని వివరించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు సాగు ఖర్చులు తగ్గడం, మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ ఉండటం అత్యంత ముఖ్యమని . ఇథనాల్ విధానం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు ఎంతవరకు చేరుతున్నాయి, ఉత్పత్తిదారులకు, వినియోగదారు లకు కలిగే లాభనష్టాలు ఏమిటి, పంటల సాగు విస్తీర్ణంలో మార్పులు చోటుచేసుకుంటే ఆహార యాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.రైతులకు ప్రయోజనం చేకూర్చేలా, ఆహార భద్రతకు భంగం కలగకుండా, పర్యావరణా నికి మేలు చేసే విధంగావిధానంలో అవసరమైన మార్పులు చేపట్టాలని తెలిపారు

రైతుల సంక్షేమం, దేశ ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత సాధించడమే ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని . ఇంధన అవసరాలను తీర్చే ప్రయత్నంలో వ్యవసాయ రంగ ప్రయోజనాలు విస్మరించబడకుండా ఇథనాల్ పెట్రోల్ విధానాన్ని సమీక్షించా లన్నారు.పెట్రోల్‌లో జీవనోపాధిని మరియు దేశ ఆహార భద్రతను కాపాడటం ప్రభుత్వ విధానంలో ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు.

నవంబర్ 15 నుండి 18వ తేదీ వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయ రైతు సంఘం మహాసభ జరగనున్నదని, దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు ఆ మహాసభలకు హాజరు కారున్నారని మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈసమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్,ఆదర్శరైతు జోన్నలగడ్డ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అప్పం సోమరాజంకు ఘన నివాళులు

రామన్నపేట, అక్టోబ ర్ 11 (ప్రజా జ్యోతి) రామన్నపేట సీనియర్ జర్నలిస్టు వార్తా విలేకరి,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అప్పం చెన్నకేశ్వర్ తండ్రి సోమరాజం శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట లోని వారి

స్వగృహంలో సోమరాజం మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి), గంగుల నరేందర్ రెడ్డి(ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యక్షులు ఎండి తఖియెద్దిన్(నమస్తే తెలంగాణ), క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్(ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులు బోయపల్లి యాదయ్య (విజన్ ఆంధ్ర), మద్దెగల్ల నరసింహ (జనం సాక్షి), కోశాధికారి జినుకల శ్రీనివాస్(తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శి ఎండి అర్షద్ బెగ్(మన తెలంగాణ),ఆర్గనైజర్ మాంద్ర సత్యనారా యణ (ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శి బొడ్డు పరశురాములు(తొవ్వ), కార్యవర్గ సభ్యులు నడిగోటి కృష్ణ(ప్రజాసాక్షి) కైరంకొండ సంతోష్ (మన ప్రగతి)పాల్గొన్నారు.

జాగృతిలో డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

భువనగిరి,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని స్థానిక జాగృతి,డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆవరణలో

బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భువనగిరి పట్టణ సిఐ డి.వెంకటేశ్వర్లు,కళాశాల చైర్మన్ కె,బాలక్రిష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలుసుకొని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా మార్గదర్శకంగా ఉండాలని,భారతదేశ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ జీవితంలో క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రులకు,విద్యా సంస్థకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేయడం జరిగింది.విద్యార్థులు సాంప్రదాయ వేషధారణ లో హాజరై ప్రతి క్లాస్ నుండి పెద్ద ఎత్తున వివిధ రూపాలలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేయడం జరిగింది. ప్రత్యేక ఆకర్షణతో కూడిన బతుకమ్మలను తయారుచేసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ సింగణబోయిన మల్లేశం బహుమతులను అందజేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధా కిషోరీ,శ్రావణి,భవిత,సోనీ శివరంజని,సాత్విక చరిష్మా , శిరీష తదితర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు ఏదీ.. పంటలు ఎలా బతకాలి?

పగటిపూట నాణ్యమైన కరెంటు ఇవ్వాలి.. 14బీ కాలువకు మరమ్మతులు చేపట్టాలి

ప్రభుత్వానికి పాలారం రైతు తేజావత్ వీరన్న విజ్ఞప్తి

పాలారం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే రైతులు ఎలా బతకాలని పాలారం గ్రామానికి చెందిన రైతు తేజావత్ వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్, సాగునీటి సమస్యలు ఎదురవుతుండటంతో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రిపూట విద్యుత్ సరఫరా వల్ల పొలాలకు నీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీరన్న పేర్కొన్నారు. రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. విద్యుత్ సమస్యలతో సాగు పనులకు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు.మరోవైపు పంట పొలాలకు సాగునీరు అందించే 14బీ కాలువకు మరమ్మతులు చేపట్టడంలో అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. కాలువలో నీరు సక్రమంగా ప్రవహించేలా అవసరమైన పనులు చేపట్టి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడాలని సూచించారు. కాలువ సమస్య పరిష్కారమైతే సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో విద్యుత్, సాగునీటి సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని తేజావత్ వీరన్న కోరారు. పంటలు పూర్తిగా దెబ్బతినకముందే ప్రభుత్వం స్పందించి పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు 14బీ కాలువకు మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం...!

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

యాద్గర్ పల్లి లో కోటి వ్యయంతో త్రీఫేస్ విద్యుత్ లైన్ పనులకు శంకుస్థాపన

మిర్యాలగూడ, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి): రైతులకు నిరంతరంగా 24 గంటలు విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. ఆదివారంమిర్యాలగూడ మండలం యాదార్ పల్లి గ్రామంలో సుమారు రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న త్రీఫేస్ విద్యుత్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ లైన్‌కు సంబంధించిన స్తంభాలను ఏర్పాటు చేసి, విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం 24 గంటల విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.రైతు లకు సాగునీటి సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మెహబూబ్ అలీ , తలకొప్పుల సైదులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

తదితరులు పాల్గొన్నారు.

చెప్పుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

సకాలంలో స్పందించి కుటుంబాన్ని కాపాడిన ఫైర్ సిబ్బంది, స్థానికులు

భారీగా ఆస్తి నష్టం, తప్పిన ప్రాణ నష్టం

సహాయక చర్యల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవ

మిర్యాలగూడ, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం లో ఉన్న మెట్రో ట్రేడర్స్ హోల్ సేల్ చెప్పుల దుకాణంలో ఆదివారం షార్ట్ సర్క్యూట్ తో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా దట్టమైన

పొగలు అలుముకోవడంతో, భవనంలోని సెకండ్ ఫ్లోర్ లో ఓ కుటుంబం చిక్కుకుపో యింది. స్థానికులు సమాచారం అందించడంతో సకాలంలో స్పందించిన ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రక్షణ చర్యలు చేపట్టారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సహాయక చర్యల్లో తనదైన చొరవ చూపించారు.ఫైర్ సిబ్బంది, స్థానికులను అప్రమత్తం చేసి సెకండ్ ఫ్లోర్ లో చిక్కుకున్న కుటుంబాన్ని సురక్షితంగా రక్షించగలిగారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ మున్సిపాలిటీ నుండి అదనంగా వాటర్ ట్యాంకులను రప్పించి రక్షణ చర్యల్లో చొరవ చూపారు. దీంతో సకాలంలో మంటలను అదుపు చేయగలగటంతో పెను ప్రమాదం తప్పినట్టు అయింది. ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున వివిధ కంపెనీలకు చెందిన చెప్పులు దగ్ధం కావడంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించినట్లు షాపు యాజమాన్యం పేర్కొన్నారు.

బతుకమ్మలోనూ కుల వివక్ష

దళిత సర్పంచికి అవమానం.. బతుకమ్మలోనూ కుల వివక్ష!

దళిత సర్పంచి బతుకమ్మను కలపడంతో ఆటలు బంద్

అమ్మనబోలులో ఘటన. స్థానికుల ఆగ్రహం

ఆలేరు, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): ఆడపడుచుల ఆటపాటలతో సందడిగా జరగాల్సిన బతుకమ్మ పండుగలో కుల వివక్ష చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలులో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన గ్రామ సర్పంచి మామిడాల నర్సమ్మకు

బతుకమ్మ వేడుకల్లో అవమానం ఎదురైంది. గ్రామపంచాయతీ ఎదుట బీసీ మహిళలు బతుకమ్మ ఆడుతుండగా సర్పంచి, వార్డు సభ్యురాలు బొజ్జ శ్రీలత తదితరులు అక్కడికి వెళ్లి తమ బతుకమ్మ లను వారితో కలిసి ఉంచి ఆడేందుకు ప్రయత్నించారు. అయితే మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళలు బీసీల బతుకమ్మ లతో కలిసి ఎలా ఆడుతారంటూ కొందరు మహిళలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మనస్తాపానికి గురైన సర్పంచి, వార్డు సభ్యురాలు తమ బతుకమ్మలను తీసుకుని గ్రామంలోని పోచమ్మ గుడి వద్దకు వెళ్లారు. అక్కడ ఇతర మహిళలు బతుకమ్మ ఆడుతుండగా సర్పంచి, వార్డు సభ్యురాలు తీసుకొచ్చిన బతుకమ్మ లను వాటితో కలిపి ఉంచారు. దీంతో అప్పటివరకు బతుకమ్మ ఆడుతున్న బీసీ మహిళలు ఒక్కసారిగా ఆటను నిలిపివేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం బతుకమ్మలను అక్కడి నుంచి తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో ప్రతి ఏటా రాత్రి 11.30 గంటల వరకు సందడిగా సాగే బతుకమ్మ వేడుకలు ఈసారి రాత్రి 7.30 గంటలకే అర్ధాంతరంగా ముగిశాయి.

సర్పంచికే కుల వివక్ష సెగ!

గ్రామానికి ప్రథమ పౌరురాలిగా ఉన్న సర్పంచికే కులం పేరుతో అవమానం ఎదురుకావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పూలను పేర్చి, ప్రకృతిని పూజిస్తూ మహిళలంతా ఐక్యంగా జరుపుకోవాల్సిన బతుకమ్మ పండుగలో కులాల పేరుతో వేర్పాటు చూపడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతి నిధి అనే గౌరవం కూడా లేకుండా సామాజిక వర్గం పేరుతో అవమానించడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగల్లోనూ అంటరానితనం పాటిస్తే సమాజంలో మార్పు ఎప్పుడు వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై సర్పంచి మామిడాల నర్సమ్మ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా ఈసారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళలు బీసీ మహిళల బతుకమ్మలతో కలిసి ఎలా పెడతారంటూ ఓ బీసీ మహిళ వ్యాఖ్యానించిందని తెలిపారు. వార్డు సభ్యురాలు బొజ్జ శ్రీలత మాట్లాడుతూ, తాము తీసుకొచ్చిన బతుకమ్మను అక్కడి బతుకమ్మలతో కలిపి ఉంచగానే మహిళలు ఆటను నిలిపివేసి వెళ్లిపోయారని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, అదే మండలంలోని మాటూరులోనూ ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు వేర్వేరుగా బతుకమ్మ ఆడినట్లు తెలిసింది. పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజలను ఒక్కటి చేయాల్సి ఉండగా, ఇలాంటి ఘటనలు సామాజిక అంతరాలను మరోసారిబయటపెడు తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుల వివక్షకు తావులేకుండా అందరూ సమానంగా పండుగలు జరుపుకునే పరిస్థితులు రావాలని వారు కోరుతున్నారు.

రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్‌కు ఘన సన్మానం

ఆత్మకూర్ (ఎం) అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): ఇటీవల జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన మన నేతాజీ యువజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజును నేతాజీ మండలి

సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షుడు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజ్, సభ్యులు గట్టు విశాల్, యాస సుభాష్‌రెడ్డి, కోల అఖిల్, గుండెగాని వినయ్, మాద నరేష్, కందడి మధు, కట్టెకోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లక్ష ఆర్థిక సాయం!

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): బీబీనగర్ రైలు ప్రమాదంలో సుమారు 350కు పైగా గొర్రెలను కోల్పోయి

తీవ్ర నష్టానికి గురైన భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్ చెందిన బాలముని కిష్టయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సిలువేరు బాలనర్సింహ, జూలూర్ మాజీ సర్పంచ్ యకరి రేణుక నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందల్వాయిలో ఆధ్యాత్మిక శోభ: వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

● ఒకేసారి 110 మంది భక్తుల మాలధారణ.. భక్తిపారవశ్యంలో ఇందల్వాయి గ్రామం

ఇందల్వాయి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన ఇందల్వాయి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల శుభసందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో గురుస్వాముల పర్యవేక్షణలో ఆధ్యాత్మిక వాతావరణంలో భారీ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 110 మంది భక్తులు ఒకేసారి నిష్ఠతో మాలధారణ చేశారు.

శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు

మాలధారణ సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, విశేష ద్రవ్యాలతో అభిషేకాలు మరియు రక్షాబంధన మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య గురుస్వాములు భక్తులకు మాలధారణ చేయించి దీక్షా నియమాలను ఉపదేశించారు. మాలధరించిన స్వాముల భక్తి నినాదాలు, జైకారాలతో ఇందల్వాయి గ్రామం ఆధ్యాత్మిక శోభతో మైమరిచిపోయింది.

తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు గురుస్వాములు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు, సహస్రనామ పారాయణలు, చండీ హోమం మరియు సంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అలాగే ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు, మాలధారణ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా విశేష అన్నదాన కార్యక్రమం మరియు విజయదశమి రోజున ఊరేగింపు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గురుస్వాములు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా దుర్గాదేవి మాలాధారణ కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) రామారెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆలయంలో ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మాలాధారణ, కండువా ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు నెమలి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో దాదాపు 70 మంది భక్తులకు మాలాధారణ, కండువా ధారణ చేయించారు. ఈ కార్యక్రమం అమ్మవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. భక్తులు అమ్మవారిపై భక్తిని చాటుకుంటూ నవరాత్రి దీక్షను భక్తిశ్రద్ధలతో కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దండేబోయిన సంజీవ్ మాట్లాడుతూ, అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరి సహకారంతో ఐకమత్యంగా, నిర్వహిస్తున్నామని, భక్తులందరికీ శ్రీ శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఆకాంక్షించారు.

సుద్దులం సర్పంచ్ భర్తపై కేసు నమోదు



- చిన్న రెడ్డి తలపై కుర్చీతో దాడి.. తీవ్ర రక్తస్రావం
- పని మానేస్తానన్నందుకే దాడి చేశాడని బాధితుడి ఆరోపణ
- రక్తాన్ని కుటుంబ సభ్యులు శుభ్రం చేశారంటూ వెల్లడి
- ఊరు దాటితే చంపేస్తానని బెదిరించాడని బాధితుడి ఆవేదన

ఇందల్వాయి (ప్రజా జ్యోతి)/ డిచ్‌పల్లి, అక్టోబరు 11: వ్యవసాయ పనులు మానేస్తానని చెప్పినందుకు చిన్న రెడ్డి పై సుద్దులం సర్పంచ్ భర్త తీనేటి లక్ష్మణ్‌రెడ్డి కుర్చీతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైందని, మోకాళ్లపై కూడా దాడి చేయడంతో వాపు వచ్చిందని బాధితుడు చిన్నారెడ్డి డిచ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సుద్దులం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

పని మానేస్తానన్నందుకే దాడి

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..నిర్మల్ జిల్లా భైంసా మండలం కాంబోలు గ్రామానికి చెందిన చిన్నారెడ్డి నాలుగు నెలల క్రితం సుద్దులం గ్రామానికి చెందిన తీనేటి లక్ష్మణ్‌రెడ్డి వద్ద వ్యవసాయ పనులు చేసేందుకు కుదిరాడు. అయితే కొంతకాలంగా తనకు సరిగా భోజనం పెట్టడం లేదని, ఇకపై వ్యవసాయ పనులు చేయలేనని చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడు. దీంతో లక్ష్మణ్‌రెడ్డి తన నివాసానికి పిలిపించి చంపేస్తానని బెదిరించండని తెలిపాడు.

కుర్చీతో తలపై దాడి.. రక్తస్రావం

పని ఎందుకు మానేస్తున్నావంటూ దూషిస్తూ, సుద్దులం గ్రామం దాటి వెళ్తే చంపేస్తానని బెదిరించాడని చిన్నారెడ్డి ఆరోపించాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న కుర్చీని తీసుకుని తన తల కుడివైపు బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైందని, మోకాళ్లపై కూడా కొట్టడంతో వాపు వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. తలకు గాయమై రక్తం కారుతున్న సమయంలో లక్ష్మణ్‌రెడ్డి తల్లి, అక్క, భార్య కలిసి రక్తాన్ని శుభ్రం చేశారని బాధితుడు ఆరోపించాడు. అక్కడే ఉన్న మాజీ సర్పంచ్ వెంకటేశ్ తనకు సహాయం చేయలేదని వాపోయాడు. డిచ్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం నిజామాబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్లో చూయించుకున్నానని తన తలకు గాయం కలిగి రక్తస్రావం జరగడంతో అక్కడి వైద్యులు చికిత్స చేసి గాయానికి మూడు స్టిచ్చేస్ (కుట్లు) వేశారని ఆయన తెలిపారు.

పోలీసుల వద్దకు వెళ్లకుండా బెదిరింపులు?

దాడి అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఊరు దాటితే చంపేస్తానని లక్ష్మణ్‌రెడ్డి బెదిరించినట్లు చిన్నారెడ్డి ఆరోపించాడు. భయంతో గ్రామం నుంచి బయటకు వచ్చి, మార్గమధ్యంలో గుర్తుతెలియని వ్యక్తి వాహనంపై లిఫ్ట్ తీసుకుని డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నానని తెలిపాడు. అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించాడు.

ప్రాణభయం ఉందంటున్న బాధితుడు

ప్రస్తుతం తల తిరుగుతోందని, ఆరోగ్యం బాగాలేదని చిన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై దాడి చేసిన వ్యక్తి నుంచి ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపాడు. ప్రజాప్రతినిధి కుటుంబానికి చెందిన వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు రావడం స్థానికంగా చర్చకు దారితీసింది.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

ఇందల్వాయి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి): మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఈనెల 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న 45వ జూనియర్ బాయ్స్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్కు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఇందల్వాయి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విశాల్, సతీష్, సాత్విక్, గణశ్యామ్ అనే క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలిపారు.

హెచ్ఎం, ఉపాధ్యాయుల అభినందనలు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

కరెంటు కోతలు సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

హత్నూర 11అక్టోబర్ (ప్రజాజ్యోతి) ఎడాపెడా కరెంటు కోతలు సృష్టిస్తూ రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం భీమ్లాతండా దేవుని గుట్ట తండా శివారులో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతుండటాన్ని పరిశీలించి రైతుల బాధలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేక దాటవేసే దోరని అవలం బిస్తుందని మండిపడ్డారు. రైతులు సాగుచేసిన పంట పొలాలు కరెంటు కోతలు,లో వోల్టేజీతో ఎండిపోతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కరెంటు కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున్నప్పటికీ చీమకుట్టినట్టు కూడా ప్రభుత్వానికి కావడం లేదని ఆరోపించారు. కండ్ల ముందు పంటలు ఎండిపోతుంటే ఏమి చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో రాష్ట్ర ప్రజలు నేడు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు కొనుగోలు నుండి మందుల వరకు యాప్ల పేరుతో ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం నేడు చేతికి వచ్చిన పంటను పండించుకుంటున్న తరుణంలో కరెంటు కోతలు సృష్టిస్తూ రైతులను అప్పుల ఊబిలోకి నెట్టుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు అనే నానుడిని మరొకసారి ప్రభుత్వం నిరూపించుకుందని గుర్తు చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంటలు ఎండిపోతున్నాయని ఇచ్చే కరెంటును సక్రమంగా ఇచ్చి పంటలు కాపాడాలని కోరారు.

కారు ఢీ కొని పల్టీ కొట్టిన ఆటో

● ఎనిమిది మందికి స్వల్ప గాయాలు

కొండాపూర్ ప్రజా జ్యోతి నిజాంపూర్ నుంచి సదాశివపేట మీదుగా ఏడుపాయలకు వెళుతున్న ఆటోను గుర్తుతెలియని కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆటో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు పెద్దలు, ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ కాలభైరవ నర్సరీ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆటోలో ప్రయాణిస్తున్న తొంట దేవరాజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అజాగ్రత్తగా, అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.

కోహిర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పోచారం అశోక్ ఏకగ్రీవ ఎన్నిక..!

జహీరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా,జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక ఆదివారం ఉత్సాహ భరిత వాతా వరణంలో ముగిసింది. వెంకటా పూర్ గ్రామ సర్పంచ్ పోచారం అశోక్ మండల సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం లోని సర్పంచ్‌లందరూ ఏకాభిప్రాయంతో ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వెంకటా పూర్ సర్పంచ్ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో తోటి సర్పంచ్‌లు, రాజకీయ నాయకులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కా రానికి ఆయన అంకితభావంతో పని చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. మిత్రులు, శ్రేయోభిలాషులు అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ, కోహిర్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, సర్పంచ్‌ల ఐక్యతను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.సర్పంచ్ ల మండల ఫోరం అధ్యక్షులుగా అశోక్ ను ఎన్నుకొన్న సర్పంచ్ లు బిలాల్ పూర్ సర్పంచ్ స్వర్ణకళ అశోక్, దిగ్వాల్ సర్పంచ్ అహమ్మద్ అలీ, బడంపేట్ సర్పంచ్ దయానంద్, చింతల్ ఘాట్ సర్పంచ్ విద్యాసాగర్, గొట్టిగార్ పల్లి సర్పంచ్ రాథోడ్ విశ్వనాథ్, కవేలి సర్పంచ్ సయ్యద్ నాజియా, మద్రి సర్పంచ్ వసంత, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ రాజేశ్వరి, పర్శపల్లి సర్పంచ్ బిచ్చన్న, పోతిరెడ్డి పల్లి సర్పంచ్ నర్సమ్మ, రాజనెల్లి సర్పంచ్ అమృతప్ప, సిద్దా పూర్ సర్పంచ్ చావాన్ రమేష్, పిచర్యాగడి సర్పంచ్ అమృత విరారెడ్డి చరవాణి లో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు ఏకగ్రీవ తీర్మానం చేసి మండల ఫోరం అధ్యక్షు లుగా వెంకటా పూర్ సర్పంచ్ అశోక్ ను ఎన్నుకొన్నారు.

హుగ్గెల్లిలో తాగునీటి సమస్య పరిష్కారం

● మఠం వద్ద నూతన బోరు మోటార్‌ను ఏర్పాటు చేయించిన సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి

జహీరాబాద్, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామంలోని స్థానిక మఠం సమీపంలో ఉన్న బోరుబావికి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో నూతన విద్యుత్ మోటార్‌ను అమర్చారు. గత కొద్దిరోజులుగా బోరు మోటార్ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్, వెంటనే స్పందించి కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యం. గ్రామంలోని ప్రతి కాలనీ, వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నాం. రాబోయే రోజుల్లోనూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నిరంతరం అందు బాటులో ఉంటామని పేర్కొన్నారు. సకాలంలో స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించి నందుకుగాను గ్రామ ప్రజలు సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు ప్రత్యేక ఆహ్వానం

కల్హేర్ రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం వ్యవసాయ అధికారి కల్హే ర్ శాఖ

కల్హేర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): కల్హేర్ మండల రైతులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని సోమవారం ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 12, సోమవారం ఉదయం 10 గంటలకు కల్హేర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించనున్నారు. మండలంలోని రైతు సోదరులు, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. రైతులకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ముఖ్య విషయాలపై సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సమయానికి రైతు వేదికకు చేరుకుని కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ దుర్గా భవాని కిరాణం జనరల్ స్టోర్

- ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం,అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని కిరాణం జనరల్ స్టోర్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుకాణాన్ని ప్రారంభించారు. తుక్కాపూర్ వార్డు సభ్యుడు, కొల్చారం మండల ఎన్ఎస్‌యూఐ యువజన అధ్యక్షుడు నవీన్ ఏర్పాటు చేసిన ఈ దుకాణం ప్రారంభోత్సవం సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆశీస్సులతో కిరాణం జనరల్ స్టోర్ మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యాపారం విజయవంతంగా సాగుతూ యజమానికి మంచి పేరు, ఆర్థికంగా అభివృద్ధి చేకూర్చాలని కోరుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులవారి మల్లేశం గౌడ్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు, వరిగుంతం మాజీ ఎంపీటీసీ తుడుం రామకృష్ణయ్య, రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, బండి రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్, యేసు రాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాకు భర్త కావాలి.. నలుగురు పిల్లలతో భార్య ధర్నా!

కొండపాక: అక్టోబర్(ప్రజా జ్యోతి):-నా భర్త నాకు కావాలి.. నా పిల్లలకు, నాకు న్యాయం చేయండి" అని డిమాండ్ చేస్తూ ఓ మహిళ తన పిల్లలతో కలిసి భర్త ఇంటి ముందు నిరసనకు దిగిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తేకుకునూర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హిదాయత్ (35) కు, అదే గ్రామానికి చెందిన సమీరాకు దాదాపు 10 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి నలుగురు సంతానం ఉన్నారు. గత కొంతకాలంగా వీరి మధ్య మనస్పర్థలు రావడంతో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో హిదాయత్ తనకు తలాక్ చెప్పి, మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు . ఈ విషయం తెలుసుకున్న సమీరా భర్త తనను, పిల్లలను పట్టించుకోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో న్యాయం కోసం భర్త ఇంటి ముందు నలుగురు పిల్లలతో కలిసి ఆందోళనకు దిగింది. తమ కుటుంబానికి న్యాయం జరగాలని, తన భర్తతోనే కలిసి జీవించేలా అధికారులు, స్థానిక పెద్దలు చొరవ చూపాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

ముత్యంపేట విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

తొగుట, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో తొగుట మండలం చిన్న ముత్యంపేట గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగి ముత్యాల వెంకటేశం సహకారంతో ఆదివారం 16 మందికి సైకిళ్ళు పంపిణీ చేసారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినప్పుడే వారు విద్యలో రాణిస్తారని వెంకటేశం పేర్కొన్నారు. ముత్యంపేట విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటలు పద్యాలు అందరినీ అలరించాయి. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . ప్రయాణ సౌకర్యం లేకపోవడంతో చదువులు మానేసి తమతో పాటు పనిలోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ విశ్వేశ్వర్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, జిల్లా కార్యదర్శి సంతోష్, నక్కల కులస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధి కాలియా యాదగిరి, చంద్రశేఖర్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి విష్ణువర్ధన్ పలువురు పాల్గొన్నారు.

కేసీఆర్, హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం

నారాయణరావుపేట, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నారాయణరావుపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కేసీఆర్, హరీశ్రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర సాధన కోసం వారిద్దరూ అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పాటుతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలను, జిల్లా అభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ గ్రామ ప్రజలు తమ అభిమానాన్ని, కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ సర్పంచ్ లు, యువజన, విద్యార్థి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- 15 గొర్రెల మృతి, సుమారు 2 లక్షల నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

ములుగు,అక్టోబర్11(ప్రజాజ్యోతి) మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన బొమ్మ నరసయ్య చెందిన గొర్రెల మంద పై శనివారం మధ్యరాత్రి వీధి కుక్కలు దాడి చేయడంతో15 గొర్రెలు మృతి చెందాయని సుమారుగా వీటి విలువ రెండు లక్షలు ఉంటుందని,గొర్రెల పైనే కుటుంబ ఆధారపడి ఉన్నందున కుక్కల దాడి వల్ల జరిగిన నష్టాన్ని అంతంత మాత్రంగానే ఉన్న మా ఆర్థిక పరిస్థితులను భరించలేమని మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బొమ్మ నరసయ్య ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. గ్రామస్తులు బొమ్మ నరసయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

పండుగ వేళ చిన్న నిర్లక్ష్యం.. పెద్ద నష్టం

- పండుగ పూట ప్రశాంతతే లక్ష్యం.. ప్రజల అప్రమత్తతే పోలీసులకు సహకారం
- పండుగకు ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త
- ప్రజలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ కీలక సూచనలు

తూప్రాన్,(ప్రజాజ్యోతి) అక్టోబర్ 11: దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లే సమయంలో, షాపింగ్‌కు బయటకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచించారు. పండుగల సమయంలో దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. పండుగల సందర్భంగా చాలామంది కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు వెళుతుంటారని, మరికొందరు షాపింగ్‌లు, ఇతర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్తారని, ఈ సమయంలో ఇంటి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇంటి తలుపులు, కిటికీలు సక్రమంగా మూసివేసి, పటిష్టమైన తాళాలు వేయాలని, వీలైతే ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

ప్రయాణాల్లోనూ జాగ్రత్తలు తప్పనిసరి

బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తమ బ్యాగులు, నగదు, బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రద్దీగా ఉండే మార్కెట్లు, షాపింగ్ కేంద్రాలు, బస్టాండ్లలో గుర్తుతెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచకూడదని, ప్రయాణ సమయంలో తమ వస్తువులను తామే జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులను వీలైనంత వరకు సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని, ఇంటికి తాళం వేసి వెళ్లే విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ప్రజల అప్రమత్తతే భద్రతకు తొలి మెట్టు

పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవడంతో పాటు వ్యక్తిగత, కుటుంబ భద్రతకు

ప్రాధాన్యత ఇవ్వాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా పండుగలు జరుపుకోవాలని ఆయన కోరారు.

పాములపర్తిలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- అమ్మ దయ ఉంటే అన్ని వున్నట్టే
- పూజలో పాల్గొన్న బేతి కొండల్ రెడ్డి రవళి దంపతులు

మర్కూక్ ,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. మొదటి రోజు బేతి కొండల్ రెడ్డి రవళి దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శరావళి మాత ఉత్సవ సేవ సమితి ఆధ్వర్యంలో గత 11సంవత్సరముల నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం 30మంది అమ్మవారి దీక్ష తీసుకోవడం జరుగుతుందని, ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని, అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రజకుల ఐక్యత హక్కుల సాధనకు మరో ముందడుగు

- దౌల్తబాద్ మండల నూతన అధ్యక్షుడిగా ముత్యంగారి స్వామి నియామకం

దౌల్తాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న 4వ మహాసభ ఏర్పాట్లలో భాగంగా ఆదివారం దౌల్తాబాద్, మండల కమిటీ ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 11 మండల కమిటీ లు పూర్తి చేశామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు తెలిపారు.. మండల అధ్యక్షుడు ముత్యంగారి స్వామి దౌల్తాబాద్ మండల గౌరవ అధ్యక్షులు ఆర్ మల్లేశం దౌల్తాబాద్ ఉపాధ్యక్షులు ముత్యాల శంకర్ సూరంపల్లి చిన్నాకుల నరేష్ దొమ్మాట ప్రధాన కార్యదర్శి ముత్యంగారి నవీన్ దౌల్తాబాద్ ముత్కంగారి మహేష్ దౌల్తాబాద్ ముఖ్య సలహాదారులు ముత్యంగారి స్వామి,కోశాధికారి రాముల్ల నర్సింలు దౌల్తాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికుల స్వామి కోనపూర్ యూత్ అధ్యక్షుడు ముత్యంగారి స్వదేశ్ దౌల్తాబాద్ సహాయ కార్యదర్శి కమలాకర్ ఉప్పర్ పల్లి కన్వీనర్ సట్టా బాను గొడుగుపల్ల ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ లు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో మండల కమిటీ లు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం రజక సామాజిక వర్గాన్ని ఐక్యంగా సంఘటితం చేయడం, రజకుల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అవగాహన కల్పించడం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రజకుల అభ్యున్నతికి కృషి చేయడం. ఈ సందర్భంగా రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి బలోపేతానికి సహకరించాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేయడం ద్వారా రజకుల సమస్యలను సంబంధిత అధికారుల, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార సాధనకు కృషి చేయాలని సమితి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సిద్దిపేట జిల్లాలో జరగనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి 4వ మహాసభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, రజకుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘటితంగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, ఉపాధ్యక్షులు ముత్యాల సత్య స్వామి, జూపల్లి నర్సింలు, మండల అధ్యక్షుడు జంగపల్లి రాజమల్లు, మండలం లో ఉన్న రజక నాయకులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొదల్లోకి

దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

- డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల తప్పిన ప్రమాదం
- ప్రయాణికులు సురక్షితం

ములుగు,అక్టోబర్11 (ప్రజాజ్యోతి) అసిఫాబాద్‌కు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు అదుపుతప్పి పొదల్లోకి దూసుకెల్లగా డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది, అసిఫాబాద్ కు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఆదివారం హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో మండల కేంద్రమైన ములుగు రాజీవ్ రహదారి డబుల్ బెడ్ రూమ్ సమీపంలో అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లింది డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రయాణికులు ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే
- మొదటిరోజు బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు

దౌల్తాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మొదటిరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి . మొదటిరోజు తుమ్మల లాలు దంపతులు అమ్మవారి పూజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని దుర్గ మాత ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి మొదటి రోజు దుర్గామాత బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు దుర్గామాత కి వేద పండితుల మంత్రోత్సవంతో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం దుర్గ మాత ఆలయంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు దుర్గ మాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారి మొక్కలను చెల్లించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మైనార్టీల ఓట్లే టార్గెట్టా?

-ఒక్క మైనార్టీ ఓటు తొలగినా ఊరుకోం

- మైనార్టీ విద్యకు బీఆర్ఎస్ పెద్దపీట - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట,అక్టోబర్ 11 ,(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఎస్ఐఆర్ ద్వారా కోట్లాది మంది ఓటర్ల హక్కులకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు చెందిన ఓట్లు పెద్ద సంఖ్యలో తొలగిపోయే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం పట్టణంలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తూ ఢిల్లీలో యువత చేపట్టిన నిరసనలను అడ్డుకునేందుకు ఆంక్షలు విధించారని హరీశ్‌రావు విమర్శించారు. కర్ఫ్యూ విధించడం, రైల్వే, మెట్రో, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగించడం ద్వారా ప్రజల ఆందోళనలను ఆపలేరని అన్నారు. యువతను భయపెట్టవచ్చేమో కానీ వారి ఆవేదనను అణచివేయడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. సిద్దిపేట పరిధిలో అర్హులైన ముస్లిం ఓటర్లందరి పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించి, ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల విద్య, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేదరికాన్ని అధిగమించేందుకు విద్యే ప్రధాన మార్గమని భావించి రాష్ట్రవ్యాప్తంగా 204 మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. మతపరమైన ఆచారాలను గౌరవిస్తూనే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే మైనార్టీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా ఒక్కొక్కరికి 20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించామని, సుమారు 1,700 మంది విద్యార్థులకు ఈ పథకం ఉపయోగపడిందని చెప్పారు. మైనార్టీలకు కీలకమైన రాజకీయ పదవులు కల్పించి, ప్రభుత్వ పాలనలో భాగస్వాములను చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. డిప్యూటీ సీఎం, హోంశాఖ మంత్రి వంటి పదవులను ముస్లిం నాయకులకు అప్పగించి గౌరవించామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల సంక్షేమానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రతి రంజాన్ మాసంలో స్నేహితుల సహకారంతో 4 వేల మంది నిరుపేదలకు జకాత్ పేరిట నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం పది మంది నిరుపేద ముస్లింలను ఉమ్రా యాత్రకు పంపిస్తున్నట్లు చెప్పారు. ఇన్సాన్‌పల్లి పరిధిలో మూడు ఎకరాల భూమిని సొంత డబ్బులతో కొనుగోలు చేసి, బోరు మోటారు, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. జిల్లా ఏర్పాటుతో సిద్దిపేట అభివృద్ధి చెందడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరిందని ఆయన అన్నారు. రాజకీయ స్వార్థంతో కులమతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో తరతరాలుగా కొనసాగుతున్న హిందూ--ముస్లిం సోదరభావాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ నిరంతరం ప్రజల్లో ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొంటూ, భవిష్యత్తులో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని హరీశ్‌రావు విశ్వాసం వ్యక్తం చేశారు.

జిల్లా ఏర్పాటు హర్షణీయం అభివృద్ధి ఆక్షేపణీయం!

- వికారాబాద్‌కు పదేళ్లయినా తప్పని వెనుకబాటు
- విడిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): జిల్లా ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడం ఆక్షేపణీయమని విడిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంగా వికారాబాద్ అభివృద్ధి చెందాల్సి ఉండగా, కొడంగల్ కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయని, దీంతో వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా సాధన కోసం 2010లో జిల్లా ఫోరం ఏర్పాటు చేసి, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఉద్యమాన్ని ఉధృతం చేశామని తెలిపారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి 2016 అక్టోబర్ 11న వికారాబాద్ జిల్లాను సాధించుకున్నామని గుర్తుచేశారు. అయితే, భౌగోళికంగా అనుకూలంగా లేని రీతిలో జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, ఆశించిన అభివృద్ధి కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కలెక్టరేట్, ప్రభుత్వ వైద్య కళాశాల మినహా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు పెద్దగా కనిపించడం లేదన్నారు. జిల్లా ఏర్పాటుతోనే బాధ్యత ముగియదని భావించి, అభివృద్ధి లక్ష్యంగా వికారాబాద్ జిల్లా ఫోరాన్ని విడిఎఫ్‌గా మార్చామని తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు వికారాబాద్ వెనుకబాటుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, అన్ని నియోజకవర్గాలకు సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు మరోసారి సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

వల్లభ్ నగర్‌లో నూతన రహదారి నిర్మించాలి

మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌కు స్థానికుల వినతి

బోయిన్‌పల్లి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని వల్లభ్ నగర్‌లో నూతన రహదారిని నిర్మించి స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నివాసితులు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. వల్లభ్ నగర్‌లో రహదారి సదుపాయం లేక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నూతన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన ముద్దం నర్సింహ యాదవ్, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నదీమ్ పటేల్, అఫ్సర్ మంజీల్, మహబూబ్, షేక్ అన్వర్ బాషా, సయ్యద్ సైఫుల్లా, అజీజ్ పాషా, పద్మ, అన్వర్, బాబు, జ్యోతి, శ్రీకాంత్, ప్రమీల, రాణి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- పెంజర్ల గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీకి ఝలక్
- మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్న నాయకులు
- గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్, వన్నం రవితో పాటు 54 మంది చేరిక

కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్,బీజేపీ విధానాలు నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్,బ్యాగరి రాజు,కుమ్మరి పోచయ్య,వన్నం బీరయ్య,మల్లేష్, దస్తగిరి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,వన్నం రవితో పాటు 54 మందికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తల బలమని, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ పార్టీలోకి రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీలో చేరిన వారి పేర్లు పాముల రమేష్,పాముల శేఖర్,పాముల మధవులు,పాముల మహేష్,పాముల కృష్ణ,పాముల మురళి,పాముల కృష్ణ,పాముల శివ,కందినవనం నవీన్ కుమార్,కందివనం సత్తయ్య,పి చంద్రయ్య,పి శ్రీధర్,పి సత్యనారాయణ, పాముల శ్రవణ్,పాముల రాజు, పాముల శివ,పాముల గోపాల్,

పాముల భాస్కర్,పాముల వీరేష్,మోకర్ల శివ,మోకర్ల బాలరాజు,మోకర్ల రాకేష్, రాయికల్ శంకర్,పాముల రవి, కందివనం శివశంకర్,కందివనం నందు,వన్నం రవి,వన్నం బాలరాజ్,వన్నం వీరేందర్, వన్నం మహేష్,వన్నం విష్ణు, వన్నం మహేందర్,వన్నం నాగార్జున,వన్నం శ్రీధర్,దేవరి వినయ్,దేవరి అజయ్,వి మహేష్,కోట నవీన్,కోట ప్రవీణ్,కోట శ్రీకాంత్,కోట నవీన్,కోట చింటూ,గడ్డమీది మల్లేష్,వన్నం శ్రీను,వన్నం కుమార్,అశోక్,బ్యాగర జశ్వంత్,తెలుగు పవన్, కావాలి సందీప్,పలుగుట్ట అక్షిత,విజయ్ కుమార్,కావాలి నారాయణ,ఎండీ పాషా, తదితరులు గులాబీ కండువా కప్పుకున్నారు.

ఆశా వర్కర్ల హక్కుల కోసం గొంతెత్తితే అరెస్టులా?

కొడంగల్‌లో నాయకుల అరెస్టుపై పరిగి బీఆర్ఎస్ నేతల ఖండన.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

పరిగి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): ఆశా వర్కర్ల సమస్యలు, హక్కులపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకున్న నాయకులను కొడంగల్ పోలీసులు అరెస్టు చేయడాన్ని పరిగి బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషాను పోలీసులు అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ర్యాలీలు, ఆందోళనలు చేపట్టకుండా కేవలం సమావేశం నిర్వహించుకుంటున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు.

ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషా మాట్లాడుతూ, తమను ఏ కారణంతో అరెస్టు చేశారో స్పష్టంగా తెలియజేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు. ఒక హాలులో శాంతియుతంగా సమావేశమై తమ సమస్యలు, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల గురించి చర్చించుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి తరఫున గొంతెత్తుతున్న వారిని అరెస్టు చేయడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల వేతనాలను పెంచినట్లు పేర్కొన్నారు. అప్పట్లో సుమారు రూ.9 వేలుగా ఉన్న వేతనాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి హక్కుల కోసం మాట్లాడే నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆశా వర్కర్లు శాంతియుతంగా సమావేశం నిర్వహించుకుంటున్న సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని అరెస్టు చేయడం సరికాదన్నారు. బస్టాండ్ సమీపంలో బస్సులు ఎక్కుతున్న సమయంలో ఆశా వర్కర్లను, ఇతర మహిళలను సైతం అరెస్టు చేసి తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాల్సింది పోయి, వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

అరెస్టయిన నాయకులకు సంఘీభావం తెలిపిన పరిగి బీఆర్ఎస్ నాయకులు పోలీసుల చర్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహెర్ అలీ, జాక్ రవికుమార్, మీదిగడ్డ శ్రీనివాస్, ఆంజనేయులు, శశాంక్‌రెడ్డి, నరేష్ యాదవ్, బీఆర్ఎస్ న్యాయ విభాగం నాయకుడు చైతన్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల హక్కుల సాధనకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాత ప్రతిష్ఠాపాన మహోత్సవం వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్
- దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- దసరా ఉత్సవాలతో సంగెం కలాన్‌లో ఆధ్యాత్మిక సందడి

తాండూరు, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ హాజరయ్యారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన భక్తులు దుర్గామాతను దర్శించుకునేందుకు ఆసక్తి చూపారు. అమ్మవారి ప్రతిష్ఠాపనతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ పాల్గొని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నిరంతరం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా దుర్గామాతను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. ఆదివారం రోజు దుర్గామాత ప్రతిష్ఠాపన పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుపుకునే ఈ దసరా పర్వదినం చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీకగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని భక్తులందరూ అమ్మవారి ఆరాధనతో గ్రామ ప్రజలందరికీ ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సంగెం కలాన్ గ్రామంలో దుర్గామాత ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెపొచ్చు. గ్రామ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో వర్ధిల్లాలని గ్రామ సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరులో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్

కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : మహిమ కలిగిన బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తూరు బంగారు మైసమ్మ తల్లి అంటేనే మైమగల్లదని తప్పకుండా ఆ తల్లి దీవెనలతో అందరూ మంచిగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్దన్ చారి, షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, బాలరాజు గౌడ్, చిలకమర్రి నరసింహ,పీర్ల గూడెం మహేష్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,పెద్ది రెడ్డి రాజశేఖర్ రెడ్డి,యువ నాయకుడు భరత్ గౌడ్, తుప్పర రమేష్,పాశం కృష్ణ,కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్, మాసుల లక్ష్మయ్య ముదిరాజ్, ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, ఇప్పల కుమార్ ముదిరాజ్, ఇప్పల ఆంజనేయులు, ఇప్పల సురేష్ ముదిరాజ్, ఇప్పల వెంకటేష్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, వెంకట్, గంగారం, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గురునానక్‌లో ఘనంగా ముగిసిన 'టెక్ హోరిజోన్'

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 ప్రజాజ్యోతి : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో ఐఈఈఈ, జిఎన్ఐ ఆధ్వర్యంలో, సిఎస్సి (సైబర్ సెక్యూరిటీ), సిఎస్సి (డేటా సైన్స్) విభాగాల సహకారంతో నిర్వహించిన 'టెక్ హోరిజోన్ 2.0 -- జాతీయ స్థాయి హ్యాకథాన్ 2026' విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 11 రాష్ట్రాలకు చెందిన 294 బృందాల నుంచి 1,331 మంది విద్యార్థులు పాల్గొని, 12 సాంకేతిక రంగాల్లో వినూత్న పరిష్కారాలను ప్రదర్శించారు.

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ) డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్, గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, గురునానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ పాల్గొని, విద్యార్థులందరికీ తమ సందేశంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉత్సాహం, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను అభినందించారు.

బహుమతి విజేతలు: టీమ్ నోవాజెనెసిస్ ప్రథమ బహుమతిగా 1,25,000 గెలుచుకోగా, టీమ్ ఇన్ఫినిటీ ద్వితీయ బహుమతిగా 50,000, టీమ్ ది నైస్ గైస్ తృతీయ బహుమతిగా 25,000 గెలుచుకున్నాయి. వివిధ సాంకేతిక రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలకు ఒక్కొక్కరికి 13,000 చొప్పున డొమైన్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఐటీసీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీనాథ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సయాల్, డీన్ -- ఆర్ అండ్ డీ డాక్టర్ ఎస్.వి. రంగనాయకులు, సీ ఎస్ ఈ (సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్) విభాగాధిపతి డాక్టర్ సి. సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఈ హ్యాకథాన్ విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, బృంద స్ఫూర్తి, పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సహకారాన్ని ప్రోత్సహించింది. భవిష్యత్ సాంకేతిక నాయకులను తీర్చిదిద్దడంలో జీఎన్ఐటీసీ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

జిల్లా దశాబ్ది ఉత్సవంను విజయవంతం చేయాలి

మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వెల్లడి

ధారూర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కొత్తగా ఏర్పాటై పది యేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటు, జిల్లాల అభివృద్ధి, ప్రజలకు అందించిన సేవలను స్మరించుకుంటూ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా

ప్రాజెక్టులో పర్యాటకుల సందడి

ధారూర్, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): దసరా సెలవుల సందర్భంగా కోట్ పల్లి ప్రాజెక్ట్‌కు పర్యాటకులు పోటెత్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు దసరా సెలవులు ప్రకటించగా వికారాబాద్ జిల్లా, ఇతర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా చిన్నారులు, పెద్దలు, యువకులు పెద్దఎత్తున ప్రాజెక్టు కు చేరుకొని ఉత్సాహంగా బోటింగ్ చేశారు. నీటిలో ఫెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు. వందల సంఖ్యలో పర్యాటకులు రాకతో ప్రాజెక్ట్ ప్రాంగణం ఓ జాతర వాతావరణంలా నెలకొంది. సమీప అటవీ ప్రాంతంలో వన భోజనాలు చేసి తిరుగు ప్రయాణమయ్యారు.

మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య నూతన గృహ ప్రవేశం

అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 11, ప్రజాజ్యోతి : మీర్ పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న గొల్లూరి అంజయ్యకు, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాధవ నగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ఎల్బీనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీలో అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఎంపికలో ముత్యాల విజయ మొదటి, అరుణ రెండో, శోభారాణి మూడో బహుమతి సాధించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బి.నర్సింగ్‌రావుకు అంబేద్కర్ వర్సిటీ గౌరవ డి.లిట్ పట్టా

హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : ప్రముఖ చిత్ర దర్శకుడు, చిత్రకారుడు, ఛాయాగ్రాహకుడు, కవి, క్యూరేటర్ బి.నర్సింగ్‌రావుకు చలనచిత్ర రంగం, సాహిత్యం, దృశ్య సంస్కృతి, తెలంగాణ కళా వారసత్వ పరిరక్షణలో విశేష సేవలకుగాను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టర్ ఆఫ్ లెటర్స్(డి.లిట్.) పట్టాను ప్రదానం చేయనుందని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ఎటి) సమన్వయకర్త కట్టా ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఐదు జాతీయ చలనచిత్ర పురస్కారాలు, నంది అవార్డులు సహా పలు గౌరవాలు అందుకున్న నర్సింగ్‌రావు, 'ఆర్ట్ ఎట్ తెలంగాణ' గ్రంథం ద్వారా తెలంగాణ కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పారని తెలిపారు.

జామా మసీదు నూతన కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల,అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి):
మండలంలోని పూడూర్ జామా మసీదు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ సత్తర్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్

షాదుల్లా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ నజీర్,కోశాధికారిగా మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్, ముఖ్య సలహాదారులుగా మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ ఇస్మాయిల్, కార్యదర్శులుగా మహమ్మద్ భాషు, మహమ్మద్ ఆల్ రాజ్,గౌరవ అధ్యక్షుడిగా మహమ్మద్ నజీర్, సభ్యులుగా సాజన్, షాదుల్లా, హైమద్, సాదిక్, అలీం, షబ్బీర్, జహూర్ ఎన్నికయ్యారు. మసీదు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కొడిమ్యాల, అక్టోబరు 11,(ప్రజాజ్యోతి):
మండలంలోని నాచుపల్లికి చెందిన జిట్టవేణి మధుసూదన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో

మృతి చెందగా విషయం తెలుసుకున్న వన్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ మహేశ్‌రెడ్డి ఆదివారం మృతుడి తల్లిదండ్రులను పరామర్శించి, కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండ్రల బాబు, తాళ్లపల్లి వెంకటరావు, బట్టు కిషోర్, పల్లె రాంగోపాల్, కొత్తూరు తిరుపతి పాల్గొన్నారు.

మండలంలో విస్తృతంగా రెడ్డి సంఘం నాయకుల ప్రచారం

ఇల్లంతకుంట అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం ఎన్నికలో పోటీ చేస్తున్న అధ్యక్ష అభ్యర్థి ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మండలంలోని రెడ్డి సంఘం సభ్యులను కలిసి తనకు మద్దతు ఇచ్చి తన ప్యానల్ అభ్యర్థులను గెలిపియాలని కోరారు తన ప్యానల్ ను గెలిపిస్తే రాష్ట్రంలోనే కరీంనగర్ సంఘాన్ని మొదటి స్థానంలో నిలుపుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి అభ్యర్థి కంది అశోక్ రెడ్డి మండల

రెడ్డి సంఘం కార్యదర్శి గడ్డం రవీందర్ రెడ్డి హరికృష్ణ రెడ్డి పండుగు ఎల్లారెడ్డి రాజేందర్ రెడ్డి సునీల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి సంతోష్ రెడ్డి వివిధ గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కోనేరుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

చొప్పదండి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో ఆదివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్

శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. కొక్కెరకుంట – కోనేరుపల్లి బీటీ రోడ్డు పనులు త్వరలో పూర్తి అవుతాయని తెలిపారు. సర్పంచ్ వేణుగోపాల రాజు,మండల కాంగ్రెస్ నాయకులు గన్ను శ్రీనివాస్ రెడ్డి, పెరుమాళ్ళ గంగయ్య, వడ్లూరి శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల జోగేందర్

సుల్తానాబాద్, అక్టోబరు 11: (ప్రజా జ్యోతి) :

భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన కనుకుంట్ల జోగేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోగేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్, జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కోరుట్లలో తాగునీటి కష్టాలు..

నల్లా నీళ్ల కోసం ప్రజల ఎదురు చూపులు!
రోజు విడిచి రోజు రావాల్సిన మిషన్ భగీరథ నీళ్లు సైతం సక్రమంగా సరఫరా కావడం లేదు!
ప్రజల ఇబ్బందులు పట్టించుకునేదెవరు? ఫోన్‌లో సంప్రదించినా స్పందించని మున్సిపల్ కమిషనర్!

కోరుట్ల,అక్టోబర్ 11 ప్రజాజ్యోతి:
కోరుట్ల పట్టణంలో తాగునీటి సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రోజు విడిచి రోజు సరఫరా కావాల్సిన మిషన్ భగీరథ నల్లా నీళ్లు సైతం సక్రమంగా రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత సమయంలో నీటి సరఫరా లేకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడంలో సమస్యలు ఎదురవుతున్నప్పటికీ, వాటిని పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– నల్లా నీళ్లు రాక.. నిత్యజీవితానికి ఇబ్బందులు!

ప్రతి ఇంటికి తాగునీరు అందుబాటులో ఉండటం కనీస అవసరం. వంట చేసుకోవాలన్నా, తాగేందుకు నీరు కావాలన్నా, ఇతర గృహ అవసరాలు తీర్చుకోవాలన్నా నీరు తప్పనిసరి. అయితే కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో నల్లా నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నల్లాల్లో నీళ్లు వస్తాయని ఎదురుచూసే కుటుంబాలకు నిరాశే మిగులుతోందని స్థానికులు వాపోతున్నారు.రోజువారీ పనులకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు, కూలీలు, వృద్ధులు, మహిళలు నీటి సమస్యతో అవస్థలు పడుతున్నారు. సమయానికి నీళ్లు రాకపోవడంతో ఇంటి పనులకు ఆటంకం కలుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంటే ముందస్తు ఏర్పాట్లు

చేసుకోవడం కూడా కష్టంగా మారుతోందని అంటున్నారు.

– రోజు విడిచి రోజు సరఫరా.. ఆ రోజు కూడా నీళ్లు రాకపోతే ఎలా?

మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సి ఉంది. అయితే ఇప్పటికే ఒకరోజు గ్యాప్‌తో నీటిని సరఫరా చేస్తున్న పరిస్థితుల్లో, సరఫరా చేయాల్సిన రోజున కూడా నీళ్లు సక్రమంగా రాకపోతే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నీటి సరఫరాలో అంతరాయాలకు కారణాలేమిటి? పైపులైన్లలో సమస్యలున్నాయా? సాంకేతిక లోపాల వల్ల నీటి సరఫరా నిలిచిపోతోందా? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. సమస్యకు కారణాలను గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

– ఫోన్‌లో సంప్రదించినా

స్పందించని మున్సిపల్ కమిషనర్!

పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదు. ప్రజలకు సంబంధించిన కీలక సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసినా సమాధానం లభించకపోవడం గమనార్హం. అయితే కమిషనర్ స్పందించకపోవడానికి గల కారణాలు తెలియరాలేదు.
ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నప్పుడు సంబంధిత అధికారులు సమస్యను పరిశీలించి, వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదులపై స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ తాగునీటి సమస్యపై స్పందించి, సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

– ప్రజల సమస్యలపై అధికారుల పర్యవేక్షణ ఏది?

పట్టణంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడటం మున్సిపల్ యంత్రాంగం బాధ్యత. నీటి సరఫరా షెడ్యూల్‌ను పర్యవేక్షించడం, అంతరాయాలు ఏర్పడినప్పుడు కారణాలను గుర్తించడం, అవసరమైన మరమ్మతులు చేపట్టడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉంది.నీటి సరఫరా నిలిచిపోయిన ప్రాంతాలను గుర్తించి, సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సమస్యను పరిష్కరించాలి. అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

– ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలి!

తాగునీటి సమస్యను చిన్న సమస్యగా భావించకుండా అధికారులు తక్షణ ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలకు నిర్ణీత సమయానికి నీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే వాటిని వెంటనే పరిష్కరించాలి.కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి, మిషన్ భగీరథ నల్లా నీటి సరఫరాలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజల కనీస అవసరమైన తాగునీటిని సక్రమంగా అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు తాగునీటి భరోసా కల్పించడంలో మున్సిపల్ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? నల్లా నీటి సమస్యకు ఎప్పటిలోగా పరిష్కారం లభిస్తుంది? అన్నది వేచి చూడాలి.

మోకాళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు..,

ఆధునిక రోబోటిక్ చికిత్సతో మెరుగైన జీవన ప్రమాణాలు,
కిమ్స్ ఆసుపత్రి ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ సాయి ఫణి చంద్ర

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):
మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రికి చెందిన ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు డాక్టర్ సాయి

ఫణి చంద్ర సూచించారు. ఆధునిక చికిత్సా విధానాలతో కీళ్ల సమస్యలను నియంత్రించి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.
ప్రపంచ కీళ్లవాతం దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని శ్వేతా సాయి ఫణి క్లినిక్‌లో కీళ్ల ఆరోగ్యం, మోకాళ్ల నొప్పులు, ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయస్సు పెరగడం, కీళ్ల అరుగుదల వంటి కారణాలతో నడవడం, మెట్లు ఎక్కడం, రోజువారీ పనులు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.కీళ్ల నొప్పులు ఉన్న ప్రతి ఒక్కరికీ శస్త్రచికిత్స అవసరం లేదని, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి మందులు, వ్యాయామం, భౌతిక చికిత్స లేదా అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్సను సూచిస్తారని తెలిపారు. కీళ్ల అరుగుదల తీవ్రంగా ఉన్నవారికి రోబోటిక్ సహాయక కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స ఆధునిక చికిత్సా ఎంపికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.డాక్టర్ సాయి ఫణి చంద్రకు 150కి పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహించిన అనుభవం ఉందని నిర్వాహకులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యుల సూచనలు పాటించడం, అవసరమైన భౌతిక చికిత్స చేయించుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా నిపుణుల సలహాతో తగిన చికిత్స పొందాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశం లో శ్వేతా సాయి ఫణి క్లినిక్ నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల ప్రారంభం

శ్రీ రాజరాజేశ్వర, భీమేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వేములవాడ,అక్టోబర్,11:ప్రజాజ్యోతి.
వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా మంత్రోచ్చారణల నడుమ నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అదేవిధంగా భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మండపంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ డిఈఓ ప్రతాప నవీన్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించగా, పూజకు కావలసిన ద్రవ్యాలను ఆలయ అర్చకులు మరియు వేద పండితులకు అందజేశారు. తొలిరోజు "శైలపుత్రి" అలంకారం – విశేష పూజలు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారు "శైలపుత్రి" అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7:00 గంటల నుండి ఉత్సవాల ప్రారంభం సూచకంగా క్రింది పూజా కార్యక్రమాలు నిర్వహించారు: ఉదయకాల పూజలు: స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య మిశ్రణం, ఋత్విగ్వరణం, అఖండ దీపస్థాపన, కలశ ప్రతిష్ట మరియు శ్రీ గాయత్రీ ప్రతిష్టలు జరిగాయి. మహా అభిషేకాలు: శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి అధర్వశీర్ష పూర్వక మహాఅభిషేకం, శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. జపాలు & పారాయణాలు: 9 మంది ఋత్విజులచే శ్రీ సూక్తం, దుర్గాసూక్తం, లలితా సహస్రనామ సహిత చతుష్షష్ట్యోపచార పూజలు జరిగాయి. గాయత్రీ మూలమంత్ర జపాలు, గాయత్రీ హవనం, శ్రీమద్భాగవత పురాణ ప్రవచనం మరియు దేవీ చండీ సప్తశతీ పారాయణాలు పూర్తి చేశారు. పరివార దేవతలకు పూజలు: ఆలయంలోని పంచాయతన సూక్త పరివార దేవతలైన లక్ష్మీనారాయణ, వేంకటేశ్వర, సోమేశ్వర, మహిషాసురమర్ధిని, సుబ్రహ్మణ్యేశ్వర, కాలభైరవ మరియు నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. సాయంత్ర విశేషాలు: సాయంత్రం 4:00 గంటల నుండి భీమేశ్వరాలయంలో దేవీభాగవత పురాణ ప్రవచనం, 6:15 నుండి 8:00 గంటల వరకు రాజరాజేశ్వరీ అమ్మవారికి చతుష్షష్ట్యోపచార పూజలు, కన్యాక–సువాసినీ పూజలు మరియు హరిహరుల ఉత్సవ మూర్తుల పల్లకీ సేవ ఊరేగింపు నిర్వహించారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో కూడా దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని భక్తుల కోసం ప్రత్యేక కుంకుమ పూజల సేవను అందుబాటులోకి తెచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపారు. పూజల తేదీలు: అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 20 వరకు కుంకుమ పూజ టికెట్ రుసుము: రూ. 5,000/- భక్తులందరూ ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో పాల్గొని, భీమేశ్వర స్వామివారి మరియు రాజరాజేశ్వరీ అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు పొందాలని ఆలయ పి.ఆర్.ఓ పెరిక శ్రీనివాస్ ప్రకటన ద్వారా కోరారు.

దేవి ఆగమనం.. భక్తుల కోలాహలం

డప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్యాలు
ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఊరు వాడ

మల్యాల,అక్టోబర్ 11, ప్రజా జ్యోతి :
మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు "దేవి ఆగమనం" సందర్భంగా అంగడి బజార్‌లో భక్తుల కోలాహలం అంబరాన్ని అంటింది . డప్పు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, అమ్మవారి భక్తి పాటలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వీర గోల పట్టి అమ్మవారి పాటకు యువతులు చేసిన నృత్యం సందర్శకులను ఆకట్టుకున్నాయి. వాగ్దేవి స్కూల్ విద్యార్థులు వివిధ వేషధారణలతో

ఆకట్టుకున్నారు. అమ్మవారి రూపంలో ఉన్న విద్యార్థిని చూసిన ప్రజలు నిజంగా అమ్మవారు దర్శనం ఇస్తే ఇలానే ఉంటుందేమో అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక్కొక్క విగ్రహం ఒక్కొక్క ప్రత్యేక అలంకరణతో సందర్శకులకు కనువిందు చేశాయి."దేవి ఆగమనం" ముందు కొంతమంది భక్తులు పొర్రు దండాలు పెట్టడం వారి కి దేవి పై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది.మొదటి రోజు అమ్మవారు భక్తులకు శైలపుత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ ప్రత్యేక ఘట్టాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.
నిర్వాహకులు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. తాటిపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం పక్కన ఉన్న దేవి మండపం ప్రత్యేక అలంకరణతో ఆకర్షణీయంగా నిలిచింది. తొలిరోజే వెల్లువెత్తిన భక్త జనసందోహంతో మండలంలో పండుగ సందడి ప్రారంభమైంది.

రేపాక రజక సంఘం అధ్యక్షునిగా రాచకొండ శ్రీనివాస్

ఇల్లంతకుంట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక రజక సంఘం అధ్యక్షునిగా రాచకొండ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆదివారం రోజు సమావేశమై గ్రామ రజక సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షునిగా అనంతగిరి లక్ష్మి రాజం,

తడ్కపెల్లి పోచయ్య, కోశాధికారిగా రాచకొండ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రజకుల ఐక్యతకు పాటుపడతానని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజకులు పాల్గొన్నారు.

30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు

◆ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఆర్.సీ అక్టోబర్11 ప్రజా జ్యోతి మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సునీల్‌దత్‌లతో కలిసి లబ్ధిదారులకు మొత్తం రూ.30,03,480 విలువ చేసే చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా ప్రజా పాలన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వివిధ గ్రామాల సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణిలో లాభాల వాటాను ప్రకటించాలని సీఐటీయూ ఆందోళన

◆ పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల

సత్తుపల్లి అక్టోబర్11 (ప్రజా జ్యోతి) సింగరేణిలో రివ్యూ సమావేశం జరిగినప్పటికీ,లాభాల వాటాలు యాజమాన్యం నేటికి ప్రకటించక పోవడానికి ఆగ్రహం వ్యక్తం చేసిన సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆదివారం ఉదయం జెవిఆర్ ప్రాజెక్ట్ కార్యాలయం ఓపెన్ కాస్ట్ వీధిలో ప్లకార్డులు చేత బూని, దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ నిరసన తెలిపారు.అనంతరం సత్తుపల్లి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గాదె సపంత్,ముత్యాల కార్తీక్ ల అధ్యక్షతన జరిగిన నిరసన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, లాభాల వాటాలు యాజమాన్యం ప్రకటించకుండా చేస్తున్న తత్సారాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించే పోరాటాలలో సంఘాలకతీతంగా కార్మికులు తరలి రావాలని,అప్పుడే అందరికి న్యాయం జరుగుతుందని సూచించారు.బతుకమ్మ పండుగ సంబరాలు ఆరంభం అయ్యాయని మరి కార్మికులెప్పుడు లాభాల వాటాల సంబరాలు అని యాజమాన్యాన్ని విఠల్ ప్రశ్నించారు.చీటికీ మాటికి పాలాభిషేకాలు చేసే నాయుకులెక్కడ ఉన్నారో నిద్ర లేవాలని, నిజంగా కార్మికులపై చిత్త శుద్ధి ఉంటే యాజమాన్యానికి మోకరిల్లకుండా ప్రశ్నించాలని ఎద్దేవా చేశారు.కార్మికుల చెమట చుక్కల శ్రమతో లాభాలు ఆర్జిస్తూ కార్మికులకిచ్చే లాభాల వాటా విషయంలో మౌనం పై అనుమానం వ్యక్తం చేశారు.అంతే కాకుండా 12 వ వేజ్ బోర్డు కమిటి కానరావడం లేదని,సొంతింటి కల కలగానే ఉ ందని,సంస్థ బకాయిల చెల్లింపులో ఆలస్యమేమని, మారుపేర్ల పరిష్కారానికి చొరవ లేదని, ఇన్ వాలిడేశన్ పెంపుదల ఊసే లేదని విఠల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉ పాధ్యక్షురాలు మాచర్ల స్ఫూర్తి, గిద్దయ్యా, ప్రకాష్, రంగారావు, మంగరాజు, వినోద్, రమేష్, త్రినాథ్, దేగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్11(ప్రజా జ్యోతి) పట్టణంలోని ఇటీవల నిర్మించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించారు. స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించాడని, ఉద్యమ నేత, ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి తో పాటు ఆ సంఘ నాయకులు మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అండర్-17 హాకీ పోటీలకు జిల్లా జట్టు

సుజాతనగర్, అక్టోబర్ 11,(ప్రజాజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-17 హాకీ పోటీల్లో పాల్గొనేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హాకీ జట్టు సిద్ధమైంది. జిల్లా ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ భావుసింగ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో జిల్లా తరపున బరిలోకి దిగుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల--అలంపూర్ ప్రాంతంలో జరగనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు జట్టు సభ్యులు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీ భావుసింగ్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు మైదానంలో నిరంతర సాధనతో, క్రమశిక్షణతో ఆడి అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి జరుగుతున్న కృషికి, విద్యార్థుల పట్టుదలకు ఈ అవకాశం దక్కడం నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో విజయాలు సాధించి, ఉన్నతస్థాయి (జాతీయ) పోటీలకు ఎంపిక కావడంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు హర్ష భావం వ్యక్తపరిచారు. తదుపరిగా క్రీడాభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారూ, శు భాకాంక్షలు అందించారు.

నేడు పాల్వంచలో హోటల్స్ బంద్

కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి) పాల్వంచ పట్టణంలోని ఫుడ్ వ్యాపార సంస్థల యజమానులుబి ఆయా హోటల్స్ లలో పనిచేస్తున్న వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న మంగళవారం పాల్వంచలోనీ అన్ని రకాల ఫుడ్ వ్యాపారస్తులు బందు పాటించేందుకు పాల్వంచ హోటల్స్ అసోసియేషన్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు విశ్వేశ్వర మాట్లాడుతూ హోటల్స్ యజమానులు రేపు నిర్వహించే బందులో భాగంగా అంబేద్కర్ సెంటర్లో సమీపంలో గల మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు ,కావున పట్టణంలోని హోటల్ యజమానులు, వర్కర్లు అందరూ సమావేశానికి హాజరై బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ హోటల్స్ అసోసియేషన్ నాయకులు కోరారు

అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యత

◆ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

◆ పాలేరు నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

పాలేరు ఆర్.సీ అక్టోబర్11 ప్రజా జ్యోతి ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏదులాపురం మునిసిపాలిటీ 23 వ వార్డులో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గిరిజన భవనం, కూసుమంచి మండలం మంగళితాండ గ్రామంలో మంగళితాండ నుండి దుబ్బబండ వరకు రూ. 163.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు, జుజ్జుల్ రావుపేట గ్రామంలో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న 100 కేఎల్ ఓహెచ్ఎస్ఆర్, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మంగళితాండ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 30 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి చెక్కుల పంపిణీ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాల లబ్ధి చేకూరుస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నదని తెలిపారు. ఇందరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్నబియ్యం పంపిణీతో పాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కల్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించమనే దుష్ప్రచారం నమ్మొద్దని, కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఎల్నినో కారణంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాగునీరు, కరెంట్ సమస్య తీవ్రంగా ఎదురవుతుందని, ప్రమాదం అంచున ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉ ందని ఆందోళన వ్యక్తం చేశారు. కరంట్ ను యూనిట్ కి 15 రూపాయలు పెట్టి కొనాలన్నా, ఏ ప్లాట్ ఫామ్ లోనూ కరంట్ అందుబాటులో లేదన్నారు. రైతన్నలు మొదటి పంటను వేసి ఇబ్బంది పడకుండా, ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మొదటి పంటను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే, నీటి, కరెంట్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతన్నలు రెండవ పంట వెయ్యొద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి

◆ రైతులు రెండో పంట వేసి ఇబ్బంది పడొద్దు

◆ యూనిట్‌కు రూ.15 చెల్లించినా విద్యుత్తు దొరకని పరిస్థితి

◆ తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శతవిధాల కృషి

◆ భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రణాళిక

- కేంద్రాన్ని కలిసి తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కోరతాం

◆ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

◆ కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఐటీడీఏ నిధులు రూ.1.63 కోట్లతోమంగలితండా--దుబ్బతండా మధ్య నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జుజ్జుల్ రావుపేటలో రూ.45 లక్షలతో చేపట్టనున్న ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. మంగలితండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే.. హటియాతండాలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బదావత్ వీరన్న తండ్రి బాషూ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల శ్రీకార సభల్లో మంత్రి ప్రసంగించారు. రూ.15 పెట్టినా విద్యుత్తు దొరకడం లేదు.గతంలో యూనిట్ విద్యుత్తు రూ.7, రూ.8కు లభించేదని, ప్రస్తుతం విద్యుత్తు కొరత తీవ్రంగా ఉందని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. యూనిట్‌కు రూ.15 చెల్లించి కొనుగోలు చేయాలన్నా దేశంలో విద్యుత్తు లభించని పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇప్పటి నుంచే పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రెండో పంట సాగు వద్దు

ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రైతులు రెండో పంట సాగు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని, ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.

కేంద్రాన్ని కలిసి ప్రత్యేక ప్యాకేజీ కోరతాం

ఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి అధిక ఆర్థిక సహాయం అందించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని అభ్యర్థించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ దివాకర.టీఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. హాఫీజుద్దీన్, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ నాయక్, ఎడవెల్లి ముత్తయ్య, జూకూరి గోపాలరావు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త జిల్లాలకు దశాబ్ది వేడుకలు

◆ మణుగూరులో ఘనంగా రన్ కే ◆ కేసీఆర్ హయాంలో ఏర్పడ్డ జిల్లాలకు బీఆర్ఎస్ సంబరాలు

◆ పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 11, ప్రజాజ్యోతి.. తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడి దశాబ్ది పూర్తి చేసుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహిస్తోందని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మణుగూరు పట్టణంలో రన్ కే జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల్లో కొత్త జిల్లాల ఏర్పాటు ఒకటని, దానివల్ల పాలన ప్రజలకు మరింత చేరువైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అప్పట్లో మణుగూరు లాంటి మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజలు జిల్లా పనుల కోసం ఖమ్మం వరకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్తగూడెంలోనే అన్ని పనులు పూర్తవుతున్నాయని గుర్తు చేశారు. ఈ రన్ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో... ఆదరణ విద్యార్థులకు సరుకులు పంపిణీ

హైదరాబాద్, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తండ్రి స్వర్గీయ మామిడి రామయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మామిడి రామయ్య ఫౌండేషన్(ఎంఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో సరూర్ నగర్ లోని ఆదరణ విద్యార్థుల ఆశ్రమంలో నిత్యావసర

సరుకులు పంపిణి చేశారు.ఆశ్రమంలో ఉంటూ, చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల కోసం అవసరమైన నిత్యావసర సరుకులను ఫౌండేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జే. మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, తన తండ్రి స్వర్గీయ మామిడి రామయ్య స్మారకార్థం గత 15 సంవత్సరాలుగా ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆయన వర్ధంతి రోజు పేదలకు తనవంతు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. సమాజంలో ఎంతోమంది అనాథ పిల్లలు, వృద్ధులు దిక్కులేని స్థితిలో జీవశ్చవాలుగా బతుకుతున్నారని, అలాంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. పాతికేళ్ళుగా అనాథ పిల్లలను చేరదీసి విద్యావంతులను చేస్తున్న ఆదరణ సంస్థ నిర్వహకులు అభినందనీయులని మామిడి సోమయ్య పేర్కొంటూ, ఈ సందర్భంగా ఆదరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జే. మాధవరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, ఎల్బీగగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

రిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు

అధికారి బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించి లిఖితపూర్వక ఫిర్యాదులను అందజేయాలని కోరారు. సంబంధిత శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు కార్యాలయ సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో స్పందించాలని సూచించారు.

వేదమంత్రోచ్ఛారణలతో గోదావరి నదీహారతి

భక్తిభావంతో పులకించిన భక్తజనం

భద్రాచలం, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద ఆదివారం సాయంత్రం భద్రాద్రి పురోహితుల సంఘం ఆధ్వర్యంలో నదీహారతి

కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ భక్తుల ఆదరాభిమానాలతో వేదమంత్రోచ్చారణల మధ్య గోదావరి హారతి నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, లోకకల్యాణం సిద్ధించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ముందుగా గణపతి పూజ, గోదావరి అష్టోత్తర శతనామార్చన నిర్వహించి, భక్తులతో 108 సార్లు శ్రీరామ నామస్మరణ చేయించారు. అనంతరం సీతారామచంద్రస్వామికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు హారతి సమర్పించారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ కోరారు. అనంతరం శాంతి మంత్ర పఠనం చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ బికార్యక్రమంలో రవికుమార్ శర్మ, సత్యప్రసాద్ శర్మ, రామాచార్యులు, తేజశర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, తిరుపతిరావు, శివ, పీఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

కేంద్ర ప్రభుత్వ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ బోనకల్ మండల సమితి సమావేశం ఆదివారం తూము ప్రకాశరావు భవన్ రాయన్నపేట గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ఏలూరి పూర్ణచందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగానికి లోబడి స్వతంత్ర సంస్థ ఉండాల్సిన ఎన్నికల సంఘం బిజెపి నేతృత్వంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వారి రాజకీయ ప్రయోజనాలకు ఎన్నికల ప్రధాన అధికారిగా జ్ఞానేష్ కుమార్ ని అడ్డం పెట్టుకొని పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.

క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం

ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితు ల అరెస్ట్
ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్
రెండేళ్లలో పెట్టుబడులు రె ట్టింపు అవుతా యనిమోసం
పోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వంద లాది మందికి టోకరా
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాల్లో 500 మంది బాధితు లు
కోట్లలో మోసం జరిగినట్లు అనుమానం
వరంగల్, కరీంనగర్, నిజా మాబాద్, ఆదిలాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బా ధితులు
మొత్తం 10 కోట్లకు పైగా మోసం చేసిన నిందితులు
ఆదిలాబాద్ వన్ టౌన్ పరి ధిలో 3 నుంచి సుమారు రూ.21 లక్షలు వసూలు
జూమ్ మీటింగ్‌లు, హోటళ్ల లో సమావేశా లతో ప్రజలకు వల
ఆరుగురిపై కేసు నమోదు..
ఇద్దరి అరెస్ట్, ఆస్తులు, సెల్ ఫోన్లు స్వాధీనం
వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి): క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తా యని, రెండేళ్లలో పెట్టుబడు లు రెట్టింపు అవుతాయని నమ్మించి ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థకు చెందిన ఇద్దరు నిందితుల ను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ ము ఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వందలాది మందిని మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసి నట్లు అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయు ల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. తలమడుగు మండలం రు య్యాడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు జువ్వక న ర్సింలును ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు సంప్రదిం చి, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, పెట్టు బడి రెట్టింపు అవుతుందని, X4+4 రాబడులు కూడా పొందవచ్చని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
వారి మాటలు నమ్మిన న ర్సింలు 2023లో ఐటిసి 58 708 ఐడీ ద్వారా రూ.7,50, 000 పెట్టుబడిగా పెట్టారు. అయితే పలుమార్లు డబ్బు లు తిరిగి ఇవ్వాలని కోరినా నిందితులు చెల్లించకపోవ డంతో బాధితుడు పోలీసు లను ఆశ్రయించాడు. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీ స్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 17/2026, సెక్షన్లు 420, 40 9 ఐపీసీ, ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్

(బ్యానింగ్) చట్టంలోని సెక్ష న్లు 3, 4 ప్రకారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.
నిందితులు cticlub.org పేరుతో వెబ్‌సైట్‌ను రూపొం దించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీ పే రుతో పెట్టుబడుల పథకాన్ని నిర్వహించినట్లు పోలీసుల

విచారణలో వెల్లడైంది. రూ. 1,000 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ ప్యాకేజీలను ప్రవేశపెట్టి, పెట్టుబడి పెట్టిన మొత్తం రెండేళ్లలో రెట్టింపు అవుతుందని ప్రజలను న మ్మించారు.ఈ పథకంలో నా న్ వర్కింగ్ ప్లాన్, వర్కింగ్ ప్లాన్ పేరుతో రెండు విధానా లను ప్రవేశపెట్టారు. నాన్ వ ర్కింగ్ ప్లాన్‌లో రెండేళ్లకు పె ట్టుబడి రెట్టింపు అవుతుం దని, వర్కింగ్ ప్లాన్‌లో కొత్త సభ్యులను చేర్చితే వారి పె ట్టుబడులపై 25 శాతం వర కు కమీషన్ లభిస్తుందని ఆ శ చూపినట్లు గుర్తించారు. ఎక్కువ లాభాలు వస్తాయ నే ఆశతో మరింత మందిని సభ్యులుగా చేర్చుకునేలా ప్రోత్సహించి, వారి నుంచి డబ్బులు వసూలు చేసిన ట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల్లో నమ్మకం కలిగించేం దుకు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీలలో సమా వేశాలు నిర్వహించడంతో పాటు జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వా రా పథకం గురించి వివ రించారు. డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేస్తూ తమ సంస్థపై నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశారు.పెట్టుబడులు పెట్టాలనుకునే వారితో వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయిం చి, ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లు లేదా గూగుల్ పే వంటి డిజి టల్ చెల్లింపు మార్గాల ద్వా రా డబ్బులు పంపించాలని సూచించారు. డబ్బులు చె ల్లించిన వారికి వారి ఐడీల లో ఐటీసీ క్రిప్టో కరెన్సీ జమ చేసినట్లు చూపించేవారు.

కొత్త క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లపై విచారణ:

ప్రస్తుతం యుఎస్–డిఎక్స్, డెక్సా పేర్లతో ఉన్న క్రిప్టో కరె న్సీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూ డా పెట్టుబడిదారులను ఆక ర్షిస్తున్నారనే సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నా రు. ఈ ప్లాట్‌ఫామ్‌ల కార్య కలాపాలు, ఆర్థిక లావాదేవీ లు, నిందితులతో ఉన్న సం బంధాలపై దర్యాప్తు కొన సాగుతోంది.

ఆదిలాబాద్‌లో ఐదుగురికి రూ.21 లక్షల నష్టం:

2023లో నిందితులు తమ ఏజెంట్ల ద్వారా ఆదిలాబాద్ కు వచ్చి ద్వారక హోటల్‌లో సమావేశాలు నిర్వహించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీలో పెట్టు బడులు పెడితే అధిక లా భాలు వస్తాయని ప్రజలను నమ్మించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ కేసులో ఫి ర్యాదుల ప్రకారం బాధితు లు పెట్టుబడిగా చెల్లించిన వివరాలు ఇలా ఉన్నాయి.

జువ్వక నర్సింలు – రూ.7. 50 లక్షలు, చిక్కి గంగాధర్ రూ.7.50 లక్షలు అడ్డీ కాం తారెడ్డి – రూ.6.21 లక్షలు

ఆదిలాబాద్ వన్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదుగురు బాధితులు సు మారు రూ.30 లక్షలు నష్ట పోయినట్లు గుర్తించారు. ప్ర జల నుంచి డబ్బులు వసూ లు చేసిన అనంతరం వెబ్ సైట్‌ను మూసివేసి, పెట్టుబ డులు తిరిగి చెల్లించకుండా నిందితులు కాలయాపన చేసినట్లు పోలీసుల విచా రణలో వెల్లడైంది. బాధితు లు డబ్బులు తిరిగి ఇవ్వాల ని కోరినప్పటికీ, మరికొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెబు తూ తప్పించుకున్నట్లు ఆరో పణలు ఉన్నాయి.

నిందితుల వివరాలు:

ఎ1. పొలమారశెట్టి రత్న రాజు (47), తండ్రి ప్రకాష్ రావు, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ – ఐటీసీ గ్లోబల్ వ్య వస్థాపకుడు. (అరెస్ట్)ఎ2. దొండపాటి లక్ష్మణరావు @ లాజరస్ (46), తండ్రి సోమ రాజు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ – ఐటీసీ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు. (అరె స్ట్)ఎ3. గోపికృష్ణ – సంస్థ ప్రతినిధి.ఎ4. అజీమ్ ఖాన్ – సంస్థ ప్రతినిధి.ఎ 5. గా జుల ప్రమోద్ కుమార్ – ఏ జెంట్, వరంగల్.ఎ6. వేము నూరి సుధీర్ – ఏజెంట్, వ రంగల్.

ఆస్తులు, సెల్‌ఫోన్లు స్వాధీ నం:

ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుల్లో ఇద్దరిని పోలీ సులు అరెస్ట్ చేశారు. దర్యా ప్తులో భాగంగా నిందితుల కు సంబంధించిన జహీ రా బాద్, రాజమండ్రి కి సంబం ధించిన ఆస్తులు, సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నా రు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఆర్థిక లావాదే వీలను పరిశీలిస్తూ మిగిలిన నిందితుల పాత్ర, ఇతర బా ధితుల వివరాలు, మోసాని కి గురైన మొత్తం నగదు వివరాలను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసా గిస్తున్నారు.

ప్రజలకు ఎస్పీ సూచనలు:

క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఆన్ లైన్ ప్రచారాలు, జూమ్ మీ టింగ్‌లు, ఏజెంట్ల మాటలు నమ్మి కష్టార్జిత డబ్బులను పెట్టుబడిగా పెట్టవద్దని తెలి పారు. ఏదైనా పెట్టుబడి ప థకంలో చేరే ముందు ఆ సం స్థ విశ్వసనీయత, చట్టబద్ధ తను పూర్తిగా పరిశీలించా లని సూచించారు.ఇలాంటి మోసాలకు గురైనవారు వెం టనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, సై బర్ ఆర్థిక మోసాలకు గురై తే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమా చారం అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్ట ర్ బి. సునీల్ కుమార్, ఎస్ ఐ లు అశోక్, సంజయ్, సి బ్బంది తదితరులు పాల్గొ న్నారు.

హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే

మొదటిపేజీ తరువాయి..

మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి. అక్కడి నుంచే దేశంలోని ప్రధాన నగరాలకు మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి"

అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. దిశా డైలీ కథనం ప్రకారం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లను కూల్చివేశామని, కానీ గోవా మాత్రం డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మారిందని ఆయన తెలిపారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్‌పై విమర్శలు కొనసాగిస్తూ, ఆయన భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గోవా అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, బీజేపీ ప్రభుత్వం స్థానిక ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మండిపడ్డారు. రెండుసార్లు బీజేపీని నమ్మి గోవా ప్రజలు మోసపోయారని రేవంత్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, యువతను కాపాడుకోవాలంటే బీజేపీ అస్తవ్యస్త పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గోవాలోని కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 22న పనాజీలో ఈ ప్రచారాన్ని ప్రారంభించింది. గోవాలో భూమి, సంస్కృతి, పర్యావరణంతో పాటు స్థానిక ప్రజల అస్తిత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఈ 'గోయ్ రఖోన్న యాత్ర'ను ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 40 అసెంబ్లీ నియోజకవర్గాలను 27 రోజుల వ్యవధిలో కవర్ చేసేలా దీన్ని రూపొందించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ యాత్ర ఈ నెల 18న ముగియనుంది. గోవాలోని అధికార బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాటిపై చర్చకు అవకాశం కల్పించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. భూ వినియోగం, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం వంటి అంశాలను ఈ ప్రచారంలో ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. సీఎం ప్రమోద్ సావంత్ గోవాను డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మార్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఒక రకంగా చెప్పాలంటే డ్రగ్స్ స్టోర్‌గా మార్చారని మండిపడ్డారు. ప్రధాని మోదీ పదేపదే చెప్తున్న నషాముక్త్ భారత్‌ను గోవాలో ఎందుకు అమలు చేయట్లేదని ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌ను రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. డ్రగ్స్ కారణంగా ఇక్కడి యువత భవిష్యత్తు, గోవా ప్రతిష్ఠ దెబ్బతింటోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. గోవా నుంచి తెలంగాణకు డ్రగ్స్ సరఫరా అవుతున్న నేపథ్యంలో ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని అన్నారు.

జిబౌటీ సముద్ర తీరంలో బోటు బోల్తా

మొదటిపేజీ తరువాయి..

పట్టణం సమీపంలో బోల్తా పడిందని ఐఓఎం చెప్పింది. ఈ ప్రమాదం నుంచి సుమారు 80 మంది ఇథియోపియా పౌరులను రక్షించినట్లు పేర్కొంది. మరోవైపు స్థానిక అధికారులు ఈ బోటు యాక్సిడెంట్‌లో మరణించిన వారి అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణంగా 'హార్న్ ఆఫ్ ఆఫ్రికా' నుంచి వేల మంది వలసదారులు జీవనోపాధి కోసం, భద్రత కోసం జిబౌటీ మీదుగా బాబ్ ఎల్–మండేబ్ జలసంధిని దాటి గల్ఫ్ దేశాలకు ప్రయాణిస్తుంటారని ఐఓఎం చెప్పింది. వాస్తవానికి యెమెన్‌లో హింస కొనసాగుతున్నప్పటికీ ఈ వలసలు ఆగడం లేదని పేర్కొంది. "ఇది అత్యంత ఘోరం. జీవనోపాధి కోసం వలసదారులు ఎదుర్కొంటున్న ప్రమాదాలకు ఈ విషాధం ఒక స్పష్టమైన గుర్తు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన బంధువులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని జిబౌటీలోని ఐఓఎం చీఫ్ ఆఫ్ మిషన్ అలెగ్జాండర్ కోయిసాక్ అన్నారు. యెమెన్ దేశం దశాబ్దానికి పైగా వినాశకరమైన అంతర్యుద్ధంలో చిక్కుకుంది. ఇప్పటికీ అక్కడ ఘర్షణపూరిత వాతావరణం, అస్థిరత ఉంది. అయినప్పటికీ పేదరికం, అభద్రత, వాతావరణ మార్పుల వల్ల కలుగుతున్న ఇబ్బందుల కారణంగా, వలసదారులు ఇప్పటికీ బాబ్ ఎల్–మండేబ్ జలసంధినిదాటి యెమెన్‌కు వెళ్తున్నారు. సెప్టెంబర్ 10 నుంచి ఇథియోపియా నుంచి జిబౌటీకి 20వేల కంటే ఎక్కువ మంది వలస వెళ్లినట్లు తమ డిస్‌ప్లేస్‌మెంట్ ట్రాకింగ్ మ్యాట్రిక్స్ గుర్తించిందని ఐఓఎం తెలిపింది. కాగా ప్రస్తుత బోటు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన 64 మందికి వైద్య సాయం అందిస్తున్నామని ఐఓఎం తెలిపింది. వారిని వారి కుటుంబాల వద్దకు చేర్చేందుకు తగు సహాయం అందిస్తామని పేర్కొంది. ఇలాంటి వలసదారులకు సాయం చేయడానికి, సముద్రంలోనూ, భూమిపైనా మరణాలను నివారించడానికి స్థానిక అధికారులతో సహకారం పనిచేస్తున్నామని ఐరాస అనుబంధ సంస్థ అయిన ఐఓఎం తెలిపింది.ఐఓఎం గణాంకాల ప్రకారం, 2025లో ఇదే మార్గంలో 900 మందికిపైగా వలసదారులు మరణించడం లేదా అదృశ్యం అయ్యారు. అయినప్పటికీ వలస వెళ్లేవారి సంఖ్య 18 శాతం మేర పెరిగిందని ఐఓఎం తెలిపింది. 2026 మార్చిలో జరిగిన ఇలాంటి మరో ఘటనలో 9 మంది మరణించగా, 45 మంది కనిపించకుండా పోయారు. కాగా గతేడాది ఇటలీ సముద్ర తీరంలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. లాంపేడుసా ద్వీపంలో ఓ పడవ బోల్తా పడి 20 మంది వలసదారులు మృతిచెందారు. మరో 12 మందికిపైగా గల్లంతయ్యారు. లిబియా నుంచి బయలుదేరిన పడవలో సుమారు 92 నుంచి 97 మంది వలసదారులు ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో బయటపడ్డ సుమారు 60 మందిని ఇటాలియన్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది రక్షించారు. ఈ ఘటనపై యూఎన్ హెచ్‌సీఆర్ విచారం వ్యక్తం చేసింది. 2023లో టునీషియాలోనూ ఇలాంటి ఘోర ప్రమాదం జరిగింది. ఓ బోటు ప్రమాదవశాత్తు సముద్రంలో మునగడం వల్ల 29 మంది వలసదారులు మరణించారు. మరో 67 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.

తమిళనాడు అభివృద్ధికి

సహకరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

పన్నీర్‌సెల్వం, పళనిస్వామి, స్టాలిన్‌లతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వాలు మారినా తమిళనాడు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల తనకున్న చిత్తశుద్ధి ఎప్పటికీ మారలేదని తేల్చిచెప్పారు. ఇప్పుడు ఇదే ప్రయాణాన్ని నూతన ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఉద్ఘాటించారు. పాలనా రంగంలో ఇరు ప్రభుత్వాల సమన్వయం రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న క్రమంలో ప్రజలపై, సహకార సమాఖ్య వ్యవస్థపై తన నమ్మకం మరింత బలపడిందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధే తన ఏకైక నినాదమని వెల్లడించారు. తాజా ప్రాజెక్టులు ప్రజల రోజువారీ ప్రయాణాలను సులభతరం చేయడంతో పాటు పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా మెట్రో రైలు సేవలు 5 నగరాల నుంచి 25 నగరాలకు విస్తరించాయని వివరించారు.అంతకుముందు చెన్నై మెట్రో ఫేజ్–2 కింద రూ.4,900 కోట్ల వ్యయంతో నిర్మించిన పూనమల్లి–వడపళని మార్గాన్ని సీఎం విజయ్‌తో కలిసి ప్రధాని ప్రారంభించారు. దాదాపు 15 కిలోమీటర్ల మేర సాగే ఈ కారిడార్‌లో 11 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. కౌంటర్‌లో స్వయంగా టికెట్ కొనుగోలు చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్‌తో కలిసి నూతన మెట్రో రైలులో ప్రయాణించారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన విజయ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధమని ప్రధాని బహిరంగంగా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర–రాష్ట్ర సంబంధాల బలోపేతానికి ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం మీ అందరి ఆశీస్సులతో ప్రభుత్వాధినేతగా నేను 25 ఏళ్ల ముఖ్యమైన మైలురాయిని పూర్తి చేశాను. నేనెప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందనే మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాను. ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్రాల అంచనాలను నేను స్వయంగా అర్థం చేసుకున్నాను. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించడం సహా ప్రతి రాష్ట్రం తమ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశాను. దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయడం అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' లేదా 'వోకల్ ఫర్ లోకల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తమిళనాడుకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. విజయ్ ప్రభుత్వానికి కేంద్రం చేయూత అందిస్తోంది. దేశ తయారీరంగం అభివృద్ధిలో తమిళనాడు పాత్ర ఎంతో ఉంది. తయారీ రంగంలో తమిళనాడు మిగతా రాష్ట్రాల కంటే ముందుంది. తమిళనాడు అభివృద్ధిని చూసి కేంద్రం గర్విస్తోంది. పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది. రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. తమిళనాడుకు వచ్చే ప్రాజెక్టుల వల్ల వేలమంది యువతకు ఉపాధి లభిస్తోందని అన్నారు. అంతకుముందు 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో దిగిన ప్రధానికి గవర్నర్ అర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతం పలికారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967